


www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
శనివారం మే 18, 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత
ఋతువువైశాఖ మాసం - శుక్ల పక్షంతిథి:దశమి ఉ11.06
వరకువారం:శనివారం(స్థిరవాసరే )నక్షత్రం:ఉత్తర రా12.14
వరకుయోగం:హర్షణం ఉ10.45 వరకు
కరణం:గరజి ఉ11.06 వరకుతదుపరి వణిజ రా12.08
వరకువర్జ్యం:ఉ5.36 -7.23దుర్ముహూర్తము:ఉ5.31 - 7.13
అమృతకాలం:సా4.15 - 6.01రాహుకాలం:ఉ9.00 -
10.30యమగండ/కేతుకాలం:మ1.30 - 3.00
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 220 వైఎస్ఆర్/కడప శనివారం 18 మే 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 220 YSR/KADAPA Saturday, 18 May 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# రంజాన్ నెలలో బాంబింగ్ ఆపాలని ఇజ్రాయెల్‌కు చెప్పాను:

## మోదీ



ఇంటర్నెట్‌డెస్క్: మే 17 (తరణం బ్యూరో) పవిత్ర రంజాన్ మాసంలో గాజాపై వైమానిక దాడులను నిలిపివేయాలని తన ప్రతినిధి ద్వారా ఇజ్రాయెల్‌కు సందేశం పంపానని ప్రధాని మోదీ తెలిపారు.ఆయన ఓ హిందీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. ''రంజాన్ మాసంలో నా ప్రత్యేక ప్రతినిధిని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వద్దకు పంపించాను. ఆ పవిత్రమాసంలో బాంబింగ్ చేయవద్దన్న నా సందేశాన్ని ఆయనకు చేరవేశాడు. వారు కూడా దానిని పాటించడానికే యత్నించారు. కానీ, చివరి రెండు మూడు రోజుల్లో ఘర్షణ జరిగింది. ముస్లింల అంశాలపై తనను ఇబ్బంది పెట్టినా.. ఇటువంటి విషయాలను వెంటనే బహిర్గతం చేయను'' అని వెల్లడించారు.తనలానే పలు దేశాలు కూడా బాంబింగ్ ఆపించే దిశగా ఇజ్రాయెల్‌తో మాట్లాడేందుకు ప్రయత్నాలు చేశాయని వెల్లడించారు. వాళ్లకు ఫలితాలేమైనా వచ్చి ఉండొచ్చని.. తాను మాత్రం ప్రయత్నించినట్లు చెప్పారు. ఇక పాలస్తీనా, ఇజ్రాయెల్ పర్యటనల విషయంలో కూడా తాను మార్పు తెచ్చినట్లు పేర్కొన్నారు. ''గతంలో ఇజ్రాయెల్ పర్యటనకు వెళితే.. పాలస్తీనాకు కూడా వెళ్లడం తప్పనిసరి. సెక్యూలరిజం చూపించుకుని.. తిరిగి వచ్చేవారు. కానీ అలా చేయడానికి నేను నిరాకరించాను. ఒక సారి నేను జోర్డాన్ గగనతలం పై నుంచి పాలస్తీనాకు వెళుతున్న విషయం తెలుసుకుని ఆ దేశ రాజు నాతో మాట్లాడారు. మోదీజీ అలా వెళ్లకూడదు.. మీరు నా అతిథి. నా హెలికాప్టర్ వాడుకోవచ్చు అని చెప్పారు'' అని ప్రధాని తెలిపారు. నాడు పాలస్తీనా పర్యటనకు జోర్డాన్ రాజు హెలికాప్టర్‌లో వెళ్లగా.. ఇజ్రాయెల్ విమానాలు దానికి రక్షణ కల్పించాయని గుర్తు చేసుకున్నారు.ఈ ఇంటర్వ్యూలో మోదీ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఎన్డీయే కూటమి 400 సీట్లు సాధిస్తుందంటూ భాజపా నేతలు ధీమా వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. దీన్ని మోదీ ప్రస్తావిస్తూ.. 400 సీట్లు గెలుస్తామని ప్రజలే మాలో విశ్వాసం నింపారన్నారు. వాళ్ల దృక్పథం తనకు తెలుసన్నారు. ఇక హిందూ-ముస్లిం రాజకీయాలంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలను ప్రధాని తిప్పికొట్టారు. వారి బుజ్జగింపు రాజకీయాలను బయటపెడుతున్నందుకే తనపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

# టెండర్లలో 1.5 శాతం ఆయనకు ఇవ్వాల్సిందే:

## ఈడీ



ఇంటర్నెట్‌డెస్క్: మే 17. (తరణం బ్యూరో) మనీలాండరింగ్ కేసులో ఇటీవల అరెస్టైన ఝార ండ్ మాజీ మంత్రి ఆలంగీర్ ఆలమ్ ప్రభుత్వ టెండర్లలో భారీగా సొమ్ములు వసూలు చేసేవాడని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ న్యాయస్థానానికి వెల్లడించింది.రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన ఏ టెండర్‌లోనైనా ఆయనకు 1.5 శాతం వాటా కచ్చితంగా ఇచ్చి తీరాల్సిందేనని.. అప్పుడే అవి ఓకే అవుతాయని తెలిపింది.ఆలంగీర్ సన్నిహితుడు సంజీవ్ కుమార్ లాల్ పని మనిషి జహంగీర్ ఆలమ్ అనే వ్యక్తి ఫ్లాట్ నుంచి రూ.32.2 కోట్ల నగదును స్వాధీనం చేసుకొన్నట్లు ఈడీ పేర్కొంది. కాంట్రాక్టర్ల నుంచి కమీషన్ సొమ్ములు వసూలు చేసి పంచే బాధ్యతను గ్రామీణాభివృద్ధి శాఖలో అసిస్టెంట్ ఇంజినీర్లు చూసుకుంటారని వెల్లడించింది. ఇలానే 2022 సెప్టెంబర్‌లో ఓ ఇంజినీర్ నుంచి రూ.3 కోట్లు అందుకున్నట్లు పేర్కొంది.2020లో గ్రామీణాభివృద్ధి శాఖ చీఫ్ ఇంజినీర్ వీరేంద్ర రామ్‌పై కేసు నమోదు చేసింది. ''తన శాఖలో పనులు అప్పగించడానికి రామ్ కాంట్రాక్టర్ల వద్ద నుంచి సొమ్ములు వసూలు చేసేవాడు. ఈ డబ్బు సేకరణకు అసిస్టెంట్ ఇంజినీర్లు సాయం చేసేవారు'' అని ఈడీ పీఎంఎల్ఏ కోర్టుకు వెల్లడించింది. ఈ మొత్తం వ్యవహారంలో గ్రామీణాభివృద్ధి శాఖలో కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు ఉద్యోగులున్నారని ఈడీ పేర్కొంది. భారీ మొత్తంలో నగదు తీసుకొని.. ఆ తర్వాత వాటితో మనీలాండరింగ్ చేసినట్లు చెప్పింది.సార్వత్రిక ఎన్నికల వేళ ఝార ండ్ రాజధాని రాంచీలో గుట్టలుగా రూ.32 కోట్లు బయటపడటం తీవ్ర కలకలం రేపుతోంది. రాష్ట్ర మంత్రి ప్రైవేటు కార్యదర్శి పనిమనిషి ఇంటి నుంచి ఈడీ అధికారులు ఈ మొత్తం స్వాధీనం చేసుకున్నారు. గతేడాది ఫిబ్రవరిలో ఝార ండ్ గ్రామీణాభివృద్ధి శాఖ చీఫ్ ఇంజినీర్ వీరేంద్ర కుమార్ రామ్‌ను ఈడీ అరెస్టు చేసింది. రూ.10 వేలు లంచం తీసుకున్నాడన్న ఆరోపణలపై నాడు అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా ఈ హవాలా నెట్‌వర్క్ బయటపడింది. కాంట్రాక్టర్లకు టెండర్ల ఆశ జూపి వారి నుంచి భారీ మొత్తం డబ్బులు దండుకున్నట్లు వీరేంద్ర విచారణలో చెప్పినట్లు సమాచారం. ఇందులో తనతో పాటు చాలా మంది పెద్ద స్థాయి అధికారులు కూడా భాగస్వాములైనట్లు చెప్పాడు. మొత్తం టెండర్ విలువలో కొంత శాతం కమీషన్ తీసుకోగా.. అందులో తన వాటా 0.3 శాతమని పేర్కొన్నాడు. అతడు ఇచ్చిన వాంగ్మూలంతో ఈడీ విస్తృత దర్యాప్తు చేపట్టింది.

# స్వాతీమాలీవాల్‌పై దాడి.. కేజ్రీవాల్ మౌనం సిగ్గుచేటు:

## నిర్మలా సీతారామన్



ఢిల్లీ: మే 17 (తరణం బ్యూరో)ఆప్ ఎంపీ స్వాతీమాలీవాల్ పై దాడి ఘటన నేపథ్యంలో.. ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ మౌనం వహించడం దిగ్భ్రాంతికి గురిచేస్తోందని కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ అన్నారు.మహిళా కమిషన్‌కు ఛైర్‌పర్సన్‌గా పనిచేసిన ఆమెకు ఈ పరిస్థితి ఎదురుకావడం సిగ్గుచేటన్నారు.''తన నివాసంలోనే పార్టీ ఎంపీపై దాడి జరిగితే.. కేజ్రీవాల్ ఒక్క మాట మాట్లాడకపోవడం షాక్‌కు గురిచేస్తోంది. తగిన చర్యలు తీసుకోలేదు. దీనిపై ఆయన క్షమాపణలు చెప్పాలి. యూపీ పర్యటనలో ఆయన వెంట నిందితుడు ఉన్నాడని నాకు తెలిసింది. ఆమెకు ఎదురైన పరిస్థితి సిగ్గుచేటు. ఫిర్యాదు చేయడానికి రోజుల సమయం పట్టిందంటే.. ఆమెపై ఒత్తిడి ఉందని అనిపిస్తోంది '' అని సీతారామన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. మాలీవాల్‌పై కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ దాడికి పాల్పడిన ఘటనపై గురువారం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. నిన్న ఢిల్లీ పోలీసు బృందం ఆమె ఇంటికి వెళ్లి వాంగ్మూలాన్ని నమోదు చేసుకుంది. తనకు ఎదురైన భయానక పరిస్థితి గురించి ఆమె వెల్లడించిన విషయాలు సంచలనం సృష్టిస్తున్నాయి. అతడు తనపై విచక్షణారహితంగా భౌతిక దాడికి పాల్పడ్డాడని, సున్నితమైన శరీర భాగాలపై పలుమార్లు కొట్టాడని ఆమె వెల్లడించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో ఆప్ ఎంపీకి శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె ముఖంపై అంతర్గత గాయాలైనట్లు ఈ పరీక్షల్లో తేలిందని వైద్య వర్గాలు వెల్లడించాయి.

# షర్మిల పిటిషన్.. కడప కోర్టు ఉత్తర్వులపై సుప్రీం స్టే



ఢిల్లీ: మే 17 (తరణం బ్యూరో)ఏపీ మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసుపై మాట్లాడొద్దంటూ కడప కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.హత్య కేసుపై ఎవరూ మాట్లాడకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ వైఎస్సార్ జిల్లా వైకాపా అధ్యక్షుడు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన కడప కోర్టు.. హత్య కేసుపై మాట్లాడవద్దని ఏప్రిల్ 16న ఆదేశాలు ఇచ్చింది. దీనిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేయడంతో ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై నేడు విచారణ జరిగింది. కడప కోర్టు ఉత్తర్వులు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా.. వాక్ స్వాతంత్ర్యం, స్వేచ్ఛను హరించేలా ఉన్నాయని జస్టిస్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. ప్రతివాదుల వాదన వినకుండా ఏకపక్షంగా ఉత్తర్వులు ఇచ్చారని ఆక్షేపించింది. ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేస్తూ.. తదుపరి విచారణను వేసవి సెలవుల తర్వాత చేపడతామని సుప్రీంకోర్టు పేర్కొంది.

# అతడు నా ఛాతి, కడుపుపై కాలితో తన్నాడు:

## దాడి ఘటనపై స్వాతి మాలీవాల్



ఇంటర్నెట్ డెస్క్: మే 17 (తరణం బ్యూరో)ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మాలీవాల్ పై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ దాడికి పాల్పడిన ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే.ఈ ఘటనపై ఆమె నుంచి ఫిర్యాదు తీసుకున్న పోలీసులు బిభవ్‌ను నిందితుడిగా పేర్కొంటూ కేసు నమోదు చేశారు. వాంగ్మూలంలో స్వాతి సంచలన ఆరోపణలు చేసినట్లు తెలుస్తోంది. అతడు తనపై విచక్షణారహితంగా భౌతిక దాడికి పాల్పడ్డాడని, సున్నితమైన శరీర భాగాలపై పలుమార్లు కొట్టాడని ఆప్ (%ూూ్రా%) ఎంపీ ఆరోపించినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో తెలిపారు.ఢిల్లీ పోలీసు బృందం గురువారం మాలీవాల్ ఇంటికి వెళ్లి ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేసుకుంది. ఈ సందర్భంగా దాడి (%ూాయిఖబ్రీ%) ఘటనను ఎంపీ పోలీసులకు వివరించారు. ''సీఎం (%ూతీజఱఅఎ ఖవయితీఅఝ్రీ%) నివాసంలో కూర్చున్న నా వద్దకు బిభవ్ వచ్చి దాడికి దిగాడు. 7-8 సార్లు చెంపపై కొట్టాడు. ఛాతి, కడుపుపై కాలితో తన్నాడు. ఏం జరుగుతుందో అర్థం కాక నేను షాక్‌కు గురయ్యా. సాయం కోసం అరిచా. నన్ను నేను రక్షించుకునేందుకు అతడిని నా కాళ్లతో బలంగా తోసేశా. పరిగెడుతుంటే నా చొక్క పట్టుకుని వెనక్కి లాగాడు. సున్నితమైన శరీర భాగాలపై పలుమార్లు కొట్టాడు. పొత్తి కడుపులో విపరీతమైన నొప్పితో నడవలేకపోయా. ఎలాగో తన నుంచి తప్పించుకుని బయటకు వచ్చి పోలీసులకు ఫోన్ చేశా'' అని స్వాతి వెల్లడించినట్లు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.స్వాతి మాలీవాల్‌పై దాడి ఘటనలో ఎఫ్ఐఆర్ నమోదుస్వాతి ముఖంపై గాయాలు..దాడి ఆరోపణల నేపథ్యంలో ఆప్ ఎంపీకి శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆమె ముఖంపై అంతర్గత గాయాలైనట్లు ఈ పరీక్షల్లో తేలిందని వైద్య వర్గాలు వెల్లడించాయి.ఈ నెల 13న కేజ్రీవాల్ నివాసంలోనే ఈ ఘటన చోటుచేసుకున్న విషయం తెలిసిందే. దీన్ని ఆప్ కూడా ధ్రువీకరించి, బిభవ్‌పై చర్యలు తీసుకుంటామని తెలిపింది. దీనిపై స్వాతి గురువారం తొలిసారిగా స్పందించారు. తనకు జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని అన్నారు. ఈ విషయాన్ని రాజకీయం చేయొద్దని భాజపాకు విజ్ఞప్తి చేశారు.ఆప్‌లో ఇలాంటి దాడులు సాధారణమే..స్వాతి మాలీవాల్‌పై దాడి నేపథ్యంలో ఆప్ మాజీ నాయకురాలు షాజియా ఇల్మి సంచలన ఆరోపణలు చేశారు. గతంలో తనకూ ఇలాంటి అనుభవాలు ఎదురైనట్లు చెప్పారు. ఆ పార్టీలో కొట్టడం సర్వసాధారణమని అన్నారు. ''స్వాతిపై దాడి జరిగింది. కేజ్రీవాల్ చెప్పింది చేయడమే బిభవ్ పని. ఆ వ్యక్తి దురుసు ప్రవర్తనను నేనూ సహించాల్సి వచ్చింది. అక్కడ కొట్టడం మామూలే. ప్రశాంత్ కుమార్, యోగేంద్ర యాదవ్ లాంటి వాళ్లను బౌన్సర్లలతో గెంటేశారు. ఈ సారి హద్దులు దాటారు. పీఏతో ఓ మహిళను కొట్టించడం తగినదేనా? ఇంత జరిగాక కేజ్రీవాల్ సీఎం పదవిలో కొనసాగడం సరికాదు. ఘటనకు బాధ్యత వహిస్తూ క్షమాపణలు చెప్పి పదవికి రాజీనామా చేయాలి'' అని ఆమె డిమాండ్ చేశారు.

18.05_Thur-Tharanam 1-8.qxd 5/17/2024 8:24 PM Page 2



# శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయం లో రాహు కాలం పూజలు



నెల్లూరు మే 18(తరణం బ్యూరో )సైదాపురంలో వెలసియున్న శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలు నిర్వహించారు. మహిళలు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.ఉభయ దాతలుగా శిరిషా నాయుడు వ్యవహరించారు.

# స్ట్రాంగ్ రూముల వద్ద 24 గంటలు పటిష్టమైన భద్రత ఉండాలి

## జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన



కర్నూలు, మే 17-తరణం బ్యూరో స్ట్రాంగ్ రూముల వద్ద నియమించిన పోలీసు బలగాలు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన పేర్కొన్నారు.గురువారం రాయలసీమ యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ బ్లాక్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవిఎమ్ యంత్రాలను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ లకు సంబంధించిన సిసి కెమెరాల లైవ్ ఫీడ్ ను జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్, పాణ్యం ఆర్వో నారపు రెడ్డి మౌర్య తో కలిసి జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా రాయలసీమ యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ బ్లాక్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం లో ఈవీఎం లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ లను, సెక్యూరిటీ, కారిడార్లను కవర్ చేసేలా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు.. కంట్రోల్ రూమ్ లో పార్లమెంట్, అసెంబ్లీ కి సంబంధించిన స్ట్రాంగ్ రూమ్ లు 24 గంటలు స్క్రీన్ లలో డిస్ప్లే అవుతూ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.. భద్రతా చర్యలు పటిష్టంగా ఉండాలని, పోలీసు అధికారులు 24 గంటలు అప్రమత్తంగా వుండాలన్నారు. కంట్రోల్ రూం కి షిఫ్ట్ ల ప్రకారం నియమించిన రెవెన్యూ సిబ్బంది వివరాలను పోలీస్ అధికారులకు అందచేయాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు.. రాయలసీమ యూనివర్సిటీ స్ట్రాంగ్ రూమ్ ల వద్ద భద్రత దృష్ట్యా విధులు నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ బలగాలు, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, స్థానిక పోలీస్ కు త్రాగు నీరు, భోజన ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని డిఆర్ఓ, టీడ్కో ఎస్ఈ లను కలెక్టర్ ఆదేశించారు.. కలెక్టర్ గారి వెంట జాయింట్ కలెక్టర్, పాణ్యం రిటర్నింగ్ అధికారి నారపురెడ్డి మౌర్య, అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ మధుసూదనరావు,కుడా వైస్ చైర్మన్, వెబ్ కాస్టింగ్ నోడల్ అధికారి ప్రతాప్ రెడ్డి, టీడ్కో ఎస్ఈ రాజశేఖర్, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



నెల్లూరు మే 18(తరణం బ్యూరో )సైదాపురంలోని రాపూరు రోడ్డులో కొలువై ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం అద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# అక్రమ మైనింగ్ పై అధికారుల ఉక్కుపాదం

## జయలక్ష్మి మైనింగ్ లో అక్రమ తవ్వకాలు
## అనుమతులు లేకుండా తవ్వకాలు చేపడితే క్రిమిన కేసులు నమోదు.
## మైనింగ్ శాఖ డిడి శ్రీనివాస్ కుమార్





నెల్లూరు మే 18(తరణం బ్యూరో, ఎన్. వెంకటరత్నం )అక్రమ మైనింగ్ దందా యధేచ్ఛగా కొనసాగుతోంది... ఎన్ని కల్లో అధికారులు ఉన్నారంటూ...అక్రమార్కులు యధేచ్ఛగా ప్రభుత్వ భూములు, మైనింగ్ గడువు ముగిసిన భూములను తవ్వేస్తూ...రాయిని వెలికి తీసి తరలిస్తూ లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు.. ఈ సంఘటన సైదాపురం మండలంలో నిరాంటకంగా జరుగుతోంది.ఈ క్రమంలో భాగంగా తలుపూరు ప్రాంతంలో యంత్రాల సాయంతో రాయిని వెలికితీస్తుండడాన్ని గుర్తించిన మైనింగ్ అధికారులు దాడులు చేసి వాహనాలు స్వాదీనం చేసుకున్నారు.సైదాపురం మండలంలోని ప్రభుత్వ భూముల్లో యదేచ్ఛగా తెల్లరాయి అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి..ఎన్నికల పుణ్యమా అని.. పలువురు అక్రమార్కులు ఇప్పటికే రాయిని తవ్వేసి రాత్రికి రాత్రే సరిహద్దులు దాటించి సొమ్ము చేసుకున్నారు.. ఈ క్రమంలో భాగంగా మండలంలోని తుమ్మల తలుపూరు గ్రామ సమీపంలో లీజు గడువు పూర్తయిన జయలక్ష్మి మైనింగ్ లో అక్రమ తవ్వకాలు జోరందుకున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా అక్రమార్కులు తవ్వకాలు చేస్తుండడంతో పలువురు.. మైనింగ్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో అధికారులు దాడులు చేపట్టారు.అక్రమ తవ్వకాలు చేస్తున్న యంత్రాలను అదికారులు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. ఆ యంత్రాలను సైదాపురంలోని పోలీస్ స్టేషన్ కుతరలించారు.ఈసందర్భంగా మైనింగ్ శాఖ డీడీ శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ... అనుమతులు లేకుండా తవ్వకాలు జరుపుతున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. దీంతో దాడులు చేసి వాహనాలు సీజ్ చేశామని తెలిపారు. ఎక్కడైనా అక్రమ మైనింగ్ చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తమకు సమాచారం అందిస్తే దాడులు చేసి అక్రమ మైనింగ్ ను కట్టడి చేస్తామని ఆయన వివరించారు. ఈ దాడుల్లో ఆర్.ఐ దేవీ సింగ్, టెక్నికల్ అసిస్టెంట్ హసీనా బాను తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు.

## ఎస్సై హృషికేశవరెడ్డి.



కమలాపురం, మే 17(తరణం విలేకరి)కమలాపురం మండలం లోని ప్రజలకు మరియు వివిధ రాజకీయ పార్టీల వారికి శుక్రవారం ఎస్ఐ ఒక ప్రకటనలో రాష్ట్రం లో జరుగుతున్న పోస్ట్ పోల్ (ఎలక్షన్ తరువాత) జరుగు సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ఎవరైనా సరే, ఎంతటి వారైనా సరే గొడవలు పెట్టుకొని కొట్టుకుంటే వారిపై నాన్ బెయిలబుల్ కేస్ లు రిజిస్టర్ చేసి వెంటనే రిమాండ్ కి తరలించి , జైల్ కి పంపడం జరుగుతుంది, అదేవిధంగా రౌడీ షీట్స్ కూడా ఓపెన్ చేసి, గ్రామ బహిష్కరణ చేయడం జరుగుతుంది. మరియు సోషల్ మీడియాలో రాజకీయ పరంగా రెచ్చగొట్టె విదంగా పోస్ట్ లు పెట్టిన వారిపై మరియు గ్రూప్ అడ్మిన్ పైన తగిన చర్యలు తీసుకొంటాము. దయచేసి ఎవరూ కూడా గలాటాలు, గొడవలు పెట్టుకోవద్దు ఎదైన సమస్యలు వుంటే పోలీసు స్టేషన్ ను కువచ్చి తమ సమస్యలను తెలపాలని ఎస్సై హృషికేశవరెడ్డి .ఒక ప్రకటన తెలిపారు..

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం లో వందలాది మందికి అన్న ప్రసాద వితరణ.

## ఆరాధన మహోత్సవం,
## దీపారాధన లో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు.
## స్వామివారి కృపకు పాత్రులు కావాలని
## పిలుపునిచ్చిన డాక్టర్ ఆపినపల్లి భాస్కరాచారి.



మదనపల్లి మే 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి పట్టణం కదిరి రోడ్డు నందు వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములు వారి ఆలయం లో భక్తి శ్రద్ద ల మధ్య ఆరాధన మహోత్సవ వేడుకలు నాల్గవ రోజు కొనసాగాయి. ఆలయ అధ్యక్షులు పి లక్ష్మీనారాయణ, నవయుగ స్వర్ణకార సంఘం మరియు విశ్వకర్మ సంఘం అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ల పర్యవేక్షణలో మహోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈనెల 14వ తేదీన ప్రారంభమైన ఆరాధన మహోత్సవాలు 18వ తేదీ వరకు కొనసాగ నున్నాయి. ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున భక్తులు పుర ప్రజలు పాల్గొని స్వామి వారి కృపా కటాక్షానికి పాత్రులై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి పంచామృతా భిషేకము, ఆరాధన మహోత్సవం, మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. వేలాది గా భక్తులు హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే సాయంత్రం దీపారాధన, షాడ శోప చార పూజ కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణం లో కొనసాగాయి. శనివారం ఉదయం సుప్రభాత సేవ, కలశ ఉద్వాసన, ధ్వజ అవరోహణ, మహా మంగళహారతి తదితర కార్యక్రమాలు జరగ నున్నాయి. అదే విధంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ ప్రతి యేటా ఆనవాయితీగా వీర బ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన మహోత్సవాలకు ఈ ఏడాది పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడం, సంతోషం గా ఉందని, అన్న ప్రసాదాన్ని స్వీకరించడం మరింత సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. పండుగ వాతావరణం లో జరుగుతున్న వేడుకల్లో భక్తులు స్వచ్చందంగా పాల్గొనడం జరుగు తొందని, స్వామి వారి ఆశీస్సులు భక్తులందరికీ ఉండడంతో పాటు ప్రజలకు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు. యుగంధర ఆచారి మాట్లాడుతూ స్వామివారి ఆరాధన మహోత్సవాలలో పాల్గొని వేడుకలను జయప్రదం చేసిన భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఆలయ అభివృద్ధికి భక్తులు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వి. వీర బ్రహ్మాచార్యులు, స్వరూపాచారి, విశ్వేశ్వర ఆచారి, ఆదినారాయణ అచారి, చిన్నఅచారి, ప్రసాద్, దిలీప్, బ్రహ్మయ్య అచారి, నారాయణ ఆచారి, చంద్ర, ప్రభాకర్, లక్ష్మి నారాయణ ఆచారి, విశ్వ కర్మ, విశ్వ బ్రాహ్మణ, స్వర్ణ కార సంఘం సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ఈ నెల 22వ తేది న డయల్ యువర్ ఆర్టీసీ డి ఎం.

## మదనపల్లి 1మరియు 2 డిపోల మేనేజర్ వెంకట రమణ రెడ్డి.



మదనపల్లి మే 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) ఎపిఎస్ ఆర్టీసీ మదనపల్లి 1 మరియు 2 డిపో ల పరిధిలో ఆర్టీసీ బస్సుల వల్ల కలిగే ఇబ్బందులు, సమస్యలు మరియు ఆదాయం పెంచు కొనుట కొరకు సలహాలు సూచనలు కోసం ఈ నెల 22 వ తేది జరిగే డయల్ యువర్ డిఎం కార్యక్రమం జరుగు తుందని డిపో మేనేజర్ వెంకట రమణ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు జరిగె కార్యక్రమం లో ఏదేని సమస్యలు వున్నా తెలపాలని కోరారు. ఇందు కోసం సెల్ నెంబర్ 9959225676 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

18.05_Thur-Tharanam 1-8.qxd 5/17/2024 8:24 PM Page 3



# ఆరోగ్య సేవలలో ఆశాల పాత్ర కీలకం

## .డి.ఓయ్.ఎమ్.ఓ. డాక్టర్ రియాజ్బేగ్





రాయచోటి మే17 తరణం ప్రతినిధి ప్రతినిధి ఆరోగ్య సేవలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారులకు అందచేయుటలో ఆశాల పాత్ర. చాలా కీలకమైనది అని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి (డి.ఓయ్.ఎమ్.ఓ). డాక్టర్ రియాజ్బేగ్ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి కార్యాలయంలో నెలవారీ ఆశా నోడల్ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు అందించేందుకు ఆశాలు మూల స్తంభాలు లాంటి వారని ,ఆశాలకు నెలవారీ జరిగే ఆశా డే లలో వారికి ప్రస్తుతం జరుగుతున్న వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ఉండాలన్నారు.ప్రస్తుతం వయోజన టి.బి.టీకా కార్యక్రమంలో ఆశాలు లబ్ధిదారులను గుర్తించి టీకాకు ప్రోత్సాహించి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లకు తీసుకొచ్చి వెయిస్తున్నారని తెలిపారు. నూతనంగా నియమించబడిన ఆశాకార్యకర్తలకు మొబైల్ ఫోన్లు,సిమ్ కార్డ్స్ మరియు యూనిఫామ్ లు కూడా పంపిణీ చేశారు.ఆశా నోడల్ అధికారులు రోజువారీ ఆశాల పనితీరు పర్యవేక్షిస్తూ వారికి ఇచ్చిన ట్యాబ్ లలో రోజు లాగిన్ అయి వారు అందించు సేవలు అప్డేట్ చేయులాగున వారికి తర్ఫీదు ఇవ్వాలని ఆదేశించారు.అనంతరం ఆశానోడల్ అధికారులకు జిల్లా కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా ఐ డ్రాప్స్ పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సుగుణ, సి.హెచ్.ఓ.నారాయణ, ఈపీడేమోలోజిస్ట్ వెంకటేష్ డి.పి.ఓ.మునీశ్వర్, డి.ఎస్.ఓ.కరీముల్లా ,జిల్లాలోని వివిధ పి.హెచ్.సి ల ఆశా నోడల్ అధికారులు హాజరయ్యారు.

# నూతన ఆశాకార్యకర్తలకు మొబైల్ ఫోన్స్ పంపిణీ.

## డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య

రాయచోటి మే 17తరణం ప్రతినిధి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ధికారి కార్యాలయం లో అన్నమయ్య డి.ఎమ్.హెచ్.ఓ. డాక్టర్. కొండయ్య గారి ఆధ్వర్యంలో ఆశ నోడల్ అధికారుల నెల మీటింగ్ నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా కొత్తగా విధులు లో చేరిన ఆశ కార్యకర్తలు కు డాక్టర్ కొండయ్య గారి చేతులు మీదుగా వారికీ కొత్త సెల్ ఫోన్ మరియు సిమ్ కార్డ్స్ అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆశ కార్యకర్తలు సాంకేతిక పరిజ్ఞానం అంది పుచ్చుకొని, వృత్తి నైపుణ్యం పెంచుకోవడం ద్వారా తల్లి బిడ్డ లకు, సమాజం నకు మెరుగైన సేవలు అందించవచ్చు, మీ విధి నిర్వహాహన నిబద్ధత తో నిర్వహించడం ద్వారా పేద ప్రజలు కు ఆరోగ్య శాఖ కు వారదులు గా సేవలు అందించి మంచి గుర్తింపు మరియు పేరు తెచ్చుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డెమో దేవశిరోమణి మాట్లాడుతు ఆశ కార్యకర్తలు అన్ని ఆరోగ్యకార్యక్రమలు తో పాటు పి.సి.పి.ఎన్. డి.టి.చట్టం గురించి ఆడ బిడ్డల నిషపత్తి తగ్గితే కలిగే నష్టం గురించి సమాజం కు, తల్లి దండ్రులు కు వివరించాలన్నారు. ఈ కార్యక్రమం లో



ఎస్.ఓ.ఓబుల్ రెడ్డి, ఆశ జిల్లా నోడల్ అధికారి సుగుణ, విజయ్ కుమార్, జిల్లా వివిధ పి.హెచ్.సి ల నుండి వచ్చిన నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ఘణంగా శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి జయంతి మహోత్సవాలు.

## నేడు ఆర్యవైశ్య యువకులచే బైక్ ర్యాలీ, అన్నదానం, పుష్పపల్లకి ఊరేగింపు.

మదనపల్లి మే 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) శ్రీవాసవి జయంతిని పురస్కరించుకొని మదనపల్లి నందు వెలిసిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి మహోత్సవాలు ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో ఆర్యవైశ్య యువజన సంఘం, వినాయక చవితి కమిటీ సంఘం. శ్రీ వాసవీ మహిళా సంఘం, శ్రీ వాసవీ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్ హోమ్, వాసవీ క్లబ్, ఆర్యవైశ్య యువశక్తి, శ్రీ వాసవీ ట్రస్ట్, వివిధ మహిళా అనుబంధ సంస్థల సహకారంతో భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం సుప్రభాతం, పూజలు, అభిషేకము నిత్యకైంకర్యము, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం, సాయంత్రం చిన్నారి దేవత శ్రీయ గాన కచేరి, అన్నమాచార్య కీర్తనలు అమ్మవారి కీర్తనలు , అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో ప్రాకారోత్సవము, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం జరిగాయి. ఈ జయంతి మహోత్సవంలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ వాసవీ అమ్మవారి కృపా కటాక్షానికి పాత్రులయ్యారు. అలాగే శనివారం సుప్రభాతం, కన్యకలు, దంపతులచే గంగ తెచ్చుట, స్వస్తి వాచనం, కలశస్థాపన, నవగ్రహ పూజ, అమ్మవారికి పంచామృతా భిషేకం, విశేష అలంకారం, గణపతి హోమం, నవగ్రహ హోమం, మృత్యుంజయ హోమం, వాసవీ మాత మూలమంత్ర హోమం, పూర్ణాహుతి, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద



వినియోగం, ఆర్యవైశ్య యువకులచే ఆర్యవైశ్య హాస్టల్ నుండి బైక్ ర్యాలీ, మధ్యహ్నం ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవిని ప్రత్యేక అలంకారములతో అంగరంగ వైభవంగా పుష్పపల్లకి ఊరేగింపు జరుగుతుందని తెలిపారు.

# వైసీపీ కు "బొడ్డేడ శివ" సేవలు అమోగం

## పుట్టినరోజు వేడుకలో మలసాల రమణారావు

(అనకాపల్లి.మే17 తరణం (ప్రతినిధి)పట్టణ వైయస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడశివ జన్మదిన వేడుకలు గురువారం ఆయన స్వగృహంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నడుమ ఘనంగా జరిగాయి,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ తండ్రి రమణారావు పాల్గొని బొడ్డేడ శివ సరోజ దంపతుల ని ఆశీర్వ దించి శివ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో శివ పార్టీ కోసం ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ కోసం చాల కష్ట పడి పనిచేశారని..అధిష్టానం భరత్ ని అభ్యర్థి గా ప్రకటించిన నుండి తన వెంటే ఉండి పార్టీ గెలుపు కోసం అహర్నిశలు విశేషం గా కృషి చేశరని అభినందనలు తెలిపారు,ఈ వేడుకలలో శ్రీ సూర్య నారాయణ స్వామి ఆలయ చైర్మన్ కె ఎం నాయుడు,రాష్ట్ర డాక్టర్ వింగ్ జనరల్ సెక్రటరీ బొడ్డేడ లక్ష్మి నరసింహ రావు,దాడి నారాయణ రావు,నడిగాట్ల మధు బ్రదర్స్,సంతోష్,వాసుపల్లి తాతయ్యలు,కర్రి రమేష్,శతగోపం కుమార్,పిల్లా రాజు,పిల్లా గాంధీ,మున్నూరు శ్రీను,శ్రీదారాల మనోజ్,పెతకం సెట్టిగోపీ,కొణతాల గోవింద్,బొడ్డేడస్వామి,బొడ్డేడ హను,సురేష్,బుద్ధ నరసింహ రాజు,యల్లపు సన్యాసి నాయుడు,మొగల పల్లి సుబ్బారావు,కాండ్రేగుల తులసి,కాండ్రేగుల శ్రీను,కె . శ్యామ్,మల్లేష్,వైఎస్ఆర్సీపీ



నాయకులు,మహిళా కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని శివ కు శు భాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ఫోన్,ఫేస్ బుక్,వాట్స్ అప్ ద్వార మరియు జన్మదిన వేడుకలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు,వచ్చేది మన వైఎస్ఆర్సీపీ ప్రభుత్వమే వస్తుందని 151 అసెంబ్లీ,22పార్లమెంట్ స్థానంలలో విజయం సాధిస్తామని..కష్ట పడిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం వుంటుంది అని చెప్పారు.

# శ్రీ పుష్పాచలేశ్వర స్వామి దేవస్థానం ప్రథమవార్షికోత్సవం .



కమలాపురం మే 17(తరణం విలేఖరి) స్వయంభు శ్రీ పుష్పాచలేశ్వర స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం దేవస్థానం కమిటీ ప్రథమ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను. కోట్లూరు గ్రామపంచాయతీ సర్పంచ్. కుమారి తెలిదేల హేమలత కు అందజేశారు.కోట్లూరు పంచాయతీలో కొలువైన స్వయంభూ శ్రీ పుష్పాచలేశ్వర స్వామి దేవస్థానం పునః ప్రారంభ ప్రథమ వార్షికోత్సవం నిర్వహణ శ్రీ క్రోధి నామ సంవత్సర వైశాఖ శుద్ధ ఏకాదశి నాడు ఉదయం 6 గంటలకు గర్భగుడి పరిశుభ్రత కార్యక్రమం తో మొదలు. ఉదయం తొమ్మిది గంటలకు విశేష పూజలు కూడా జరుగును. కోట్లూరు పంచాయతీ సర్పంచ్ వారి కుటుంబ వారి సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని దేవస్థాన పునః ప్రారంభకులు మరియు కార్యనిర్వహకులు , పూజారి, శ్రీరామరాజ్యం హిందుత్వ చైతన్య వేదిక ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు అంబాబత్తుల అంద కొండ రాముడు ఆహ్వాన పత్రికను మరియు ప్రస్థానం కరపత్రికను అందజేసే ఆహ్వానించారు. ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి స్థానిక భక్తానిక ప్రజలు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమంలో మరియు పూజా కార్యక్రమంలో పాల్గొని పుష్పాచలేశ్వర స్వామి కృపా కటాక్షంలు పొందగలరని దేవస్థానం చైర్మన్, ప్రధాన కార్యదర్శి పిఎన్ అశ్విని పత్రిక ప్రకటనలు తెలియజేశారు.

# సబ్సిడీ వేరుశనగ, పచ్చిరొట్ట ఎరువులు ప్రతి లిరైతు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్



అన్నమయ్య మే 17 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లాలో రైతులకు సబ్సిడీపై వేరుశనగ మరియు పచ్చిరొట్టె ఎరువులైన జనుము, జీలుగ, పిల్లిపెసర విత్తనాలు ప్రతి రైతు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అన్నమయ్య జిల్లాలోని రైతులందరికీ 40% సబ్సిడీపై వేరుశనగ, జీలుగ, పిల్లిపెసర విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని జనుము 2578 క్వింటాళ్ళు, జీలుగ 2492 క్వింటాళ్ళు, పిల్లిపెసర 76 క్వింటాళ్లు మంజూరయ్యాయన్నారు. వేరుశనగ కె-6 రకం 35323 క్వింటాళ్లు, నారాయణీ 18046 క్వింటాళ్లు, టిసిజిఎస్900 క్వింటాళ్లు, కదిరి లేపాక్షి 1114 క్వింటాళ్లు జిల్లాకు వచ్చాయన్నారు. రైతులందరూ తమ పరిధిలోని రైతుభరోసా కేంద్రాలకు వెళ్లి కావాల్సిన విత్తనాలు ఎంపిక చేసుకొని తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలోని మండల వ్యవసాయాధికారులు మరియు గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు ఈ విషయాన్ని రైతులకు తెలియజేసి రైతుల పేర్లు నమోదు చేయాలన్నారు.

# గొడవలు పడితే గ్రామ బహిష్కరణ.

## సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న



సిద్ధవటం మే17(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) గొడవలకు పాల్పడితే గ్రామ బహిష్కరణ చేస్తామని సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం గ్రామ ప్రజలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎస్సై మాట్లాడుతూ సిద్దవటం మండలంలోని ప్రజలకు మరియు వివిధ రాజకీయ పార్టీల వారికి తెలియ చేయడం ఏమనగా రాష్ట్రంలో జరుగుతున్న పోస్ట్ పోల్ (ఎలక్షన్ తరువాత) జరుగు సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే గొడవలు పెట్టుకొని కొట్టుకుంటే వారిపై నాన్ బెయిలబుల్ కేస్ లు రిజిస్టర్ చేసి వెంటనే రిమాండ్ కి తరలించి, జైలుకు పంపడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రౌడీ షీట్స్ కూడా ఓపెన్ చేసి, గ్రామ బహిష్కరణ చేయడం జరుగుతుందన్నారు. మరియు సోషల్ మీడియాలో రాజకీయ పరంగా రెచ్చగొట్టె విదంగా పోస్ట్ లు పెట్టిన వారిపై మరియు గ్రూప్ అడ్మిన్ పైన తగిన చర్యలు తీసుకొంటామన్నారు. దయచేసి ఎవరూ కూడా గలాటాలు, గొడవలు పెట్టుకోవద్దు ఏదైన సమస్యలు వుంటే పోలీసు స్టేషన్ ను సంప్రదించాలని ఎస్సై తెలిపారు.

18.05_Thur-Tharanam 1-8.qxd 5/17/2024 8:24 PM Page 4



# ఇసుక అక్రమ రవాణా పై దాడులు

**ఇసుక అనుమతులు ఒకచోట**
**తవ్వకాలు మరోచోట**
**ఇసుక తవ్వకాలు జరుపుతున్న,**
**3 యంత్రాలు స్వాధీనం**



సిద్ధవటం మే17(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) జంగాలపల్లె ఇసుక క్వారీలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేవని పెన్నా నది నుండి ఇసుక రవాణా చేస్తుండగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల తాసిల్దార్ మురాద్వావలీ ఉత్తర్వుల మేరకు ఇసుక రవాణా నిలుపుదల చేశామని వీఆర్వో కేశవులు అన్నారు ఇసుక వాహనాలకు నింపుతున్న 5 హిటాచి యంత్రాలు పెన్నా నది నుండి సుమారు రెండు కిలోమీటర్లు వద్ద ఉన్న వెలుగు పల్లి సరిహద్దు వద్ద స్థానిక వీఆర్వో కేశవులు స్వాధీనం చేస్తున్నారు ఈ సందర్భంగా స్థానిక వీఆర్వో మాట్లాడుతూ జంగాలపల్లె పెన్నా నదిలో ఇసుక రవాణా అనుమతులు లేవని ఒంటిమిట్ట మండలం దర్జీ పల్లెపెన్నా నదిలో తవ్వకాలు జరపకుండా, జంగాలపల్లె గ్రామ పంచాయతీలో ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని ఉన్నత అధికారుల ఆదేశాలతో నిలుపుదల చేశామని యంత్రాలు పెన్నా నది నుండి వెలుగుపల్లె వద్ద ఉండగా స్వాధీనం చేసుకొని మండల తాసిల్దార్ ఆదేశాలతో పోలీస్ స్టేషన్ అప్పగిస్తామని ఆయన అన్నారు స్థానిక సర్పంచ్ వెంకటమ్మ మాట్లాడుతూ జంగాలపల్లె గ్రామపంచాయతీలో ఇసుక తవ్వకాలు పూర్తిగా నిలుపుదల చేయాలని వీరికి అడ్డు అదుపు లేకుండా పోయిందని అనుమతులు ఉన్నచోట ఇసుక తవ్వకాలు జరపకుండా మా గ్రామ పంచాయతీలో తవ్వకాలు జరపడం విడ్డూరంగా ఉందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రజా తీర్పు ఎవరి వైపో...!

**సర్వదా ఆసక్తి**
**ఇరు పార్టీల నాయకులు మాదే గెలుపు అనే ధీమా !**







రాజంపేట.మే.17 (తరణం ప్రతినిధి)ఈనెల13 వ తేదీన జరిగిన ఎన్నికల్లో ప్రజా తీర్పు ఎవరి వైపు ఉండబోతోందో అభ్యర్థులకు అంతుచిక్కక సతమతమవుతున్నారు. ఈ ఎన్నికలలో టీడీపీ, జనసేన, బీజేపీ ఎన్ డి ఏ కూటమిగానూ., కాంగ్రెస్, సిపిఐ, ఆప్ పార్టీలు ఇండియా కూటమిగానూ, అధికార వైసీపీ ఒంటరిగా బరిలోకి దిగాయి. ఐతే రాజంపేటలో ప్రధానంగా వైసిపి, ఎన్డీఏ కూటమి మధ్యన పోటీ నెలకొంది. అయితే ఇరు పార్టీల నాయకులు మాదే విజయం, మేమే గెలుస్తాం అనే ధీమాతో ఉండడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రం, వైద్య కళాశాల ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లడం, అన్నమయ్య డ్యాం తెగిపోవడం వంటి కారణాలు అధికార వైసీపీకి ప్రతికూల అంశాలుగా ఉండడంతో ఎన్డీఏ కూటమి టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం వీటినే ప్రధాన అస్త్రాలుగా మార్చుకొని ఎన్నికల్లోకి దిగారు. తాను గెలిస్తే రాజంపేటలో జిల్లా కేంద్రం ఏర్పాటుతో పాటు వైద్య కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. రాజంపేటలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో టీడీపీ అధినేత చంద్రబాబు సైతం పై రెండు అంశాలు పట్ల బహిరంగంగా రాజంపేట వాసులకు హామీ ఇచ్చారు. దీంతో టీడీపీ శ్రేణులు ఉత్సాహంగా ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచారు. వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలే తనకు శ్రీరామ రక్షగా, లోకల్ లీడర్ నినాదంతో ఎన్నికల్లో దిగారు. ఐతే, సుగవాసి బాలసుబ్రమణ్యం నాన్ లోకల్ అభ్యర్థి కావడం చేతను, రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బత్యాల చెంగల రాయుడుకు టికెట్ దక్కకపోవడంతో బత్యాల అనుచరుల్లో అసమ్మతి సుగవాసిని వెంటాడాయి. చివరికి బత్యాల వర్గం సుగవాసికి మద్దతు తెలిపినా బత్యాల మాత్రం రాజంపేట ఎన్నికలలో తల దూర్చకుండా రైల్వే కోడూరు నియోజకవర్గంలో జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ కు మద్దతుగా ఎన్నికల్లో ప్రచారం నిర్వహించారు. అంతేకాకుండా వైసీపీ అభ్యర్థి ఆకేపాటి ఎన్నికల్లో ధన ప్రవాహం సృష్టిస్తే అందుకు ధీటుగా టీడీపీ అభ్యర్థి సుగవాసి నిలబడలేకపోయారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ అభిమానులే కాక బత్యాలను వ్యక్తిగతంగా అభిమానించే వారు సైతం బత్యాల స్థానంలో సుగవాసిని ఆమోదించలేకపోయారు. దీంతో 2024 ఎన్నికలు నువ్వా నేనా అన్నట్లుగా ప్రతి పోలింగ్ బూత్ లోను పోటాపోటీగా ఎన్నికలు జరిగాయి. దీంతో ప్రజలు ఏ పార్టీకి పట్టం కడతారో పోటీలోని అభ్యర్థులకు అంతుచిక్కక తలలు పట్టుకుంటున్నారు. ఎన్నికలలో ప్రజానాడి పట్టుకోవడంలో దిక్కుతోచక ఇరుపార్టీల నాయకులు సతమతమవుతున్నారు. ఇదిలా ఉంటే, గత 40 సంవత్సరాలుగా కొనసాగుతున్న రాజంపేట సెంటిమెంట్ పట్ల అన్ని పార్టీల నాయకులలోనూ సర్వదా ఆసక్తి, ఉత్కంఠ నెలకొంది. రాజంపేట నియోజకవర్గంలో ఏ పార్టీ గెలిస్తే రాష్ట్రంలోనూ అదే పార్టీ అధికారం లోకి వస్తుందన్న సెంటిమెంట్ ఈసారి 2024 ఎన్నికల్లోనూ పునరావృతం అవుతుందా అని చర్చించుకుంటున్నారు. ఐతే, ప్రజాతీర్పు ఎటువైపు ఉందో, రాజంపేట సెంటిమెంటు కొనసాగుతుందో లేదో చూడాలంటే జూన్ 4వ తేదీ వరకు వేచి చూడాల్సిందే.

# ఘనంగా యల్లటూరు జన్మదిన వేడుకలు






రాజంపేట/ నందలూరు.మే17 (తరణం ప్రతినిధి)రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ జనసేన పార్టీ ఎన్నికల సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నందలూరు జనసేన పార్టీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన జన్మదిన వేడుకలను జనసైనికులు, కూటమి నాయకులు, గ్రామస్తుల మధ్య కోలాహలంగా నిర్వహించారు. భవిష్యత్తులో ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జనసేన పార్టీని బలోపేతం చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ వేడుకలలో యల్లటూరు శివరామరాజు, షబ్బీర్ అహ్మద్, ఆకుల చలపతి, కడిమెళ్ళ వినోద్ వర్మ, ముమ్మడిరాజు శంకర్ రాజు, హెచ్ డి ప్రసాద్, సమ్మెట ఉమామహేష్, గురివిగారి వాసు, తిప్పాయపల్లి ప్రశాంత్, మహేష్, వినయ్, సునీల్, వెంకటరాజు, సుబ్బరాయుడు, అరుణ్, సుదర్శన్, సోము, బాల, గోళ్ళ అరుణ్, సాయిరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన బ్రహ్మంగారి ఆరాధనోత్సవాలు





బ్రహ్మంగారి మఠం, మే 17(తరణం విలేఖరి) :ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మగారి మఠం లోని జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి 331 వ గురుపూజా ఆరాధనోత్సవాల సందర్భంగా నాలుగోవ రోజు నంది వాహనంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఉత్సవం భక్తిశ్రద్ధలతో కిటకిటలాడింది. శుక్రవారం మఠం భక్తులతో కళకళలాడుతూ దర్శనమిస్తుంది. బ్రహ్మంగారి మఠం యాజమాన్యం భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, మంచి నీరు, వసతి గదులు, విద్యుత్ సౌకర్యాలు, అన్నదాన ఏర్పాట్లు అడుగడుగున ఆధ్యాత్మికతతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేశారు. వీటితోపాటు వివిధ సామాజిక వర్గానికి చెందిన అన్నదాన సత్రాలు భక్తులకు అన్నదానం నిర్వహించడంలో ముందున్నాయి. పలు ప్రభుత్వ శాఖల అధికారులు ఉత్సవాల ఏర్పాట్లతోపాటు భక్తుల సేవలో నిమగ్నమై ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటున్నారు. ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పర్యవేక్షణలో భక్తులకు మెరుగైన వస్తువులు కల్పించడం జరిగింది. శుక్రవారం జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సజీవ సమాధి నిష్ఠ వహించిన పవిత్ర సుదినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున తగిన ఏర్పాట్లు సిద్ధం చేశారు. బ్రహ్మంగారి దీక్ష బంధనలంకారోత్సవం ఉంటుంది. విద్యుత్ దీపాలంకరణలతో మఠం శోభాయమానంగా సంతరించుతుంది.

# వండాడి వెంకటేశ్వర్లు ఇంటి పై దాడి

**-కేసు లో 6 మంది ముద్దాయిలను అరెస్ట్**
**-ఎస్ పి కృష్ణారావు**



అన్నమయ్య మే 17( తరణంబ్యూరో)అన్నమయ్యజిల్లా కేంద్రం రాయచోటి టౌన్, గాలివీడు మెయిన్ రోడ్, లక్ష్మీపురం యందు నివాసం వుండే వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు ఇంటి పై దాడి చేసిన వారిని 24 గంటల లోపే, అన్నమయ్య జిల్లా ఎస్ పి కృష్ణారావు, ఉత్తర్వుల మేరకు, రాయచోటి డి ఎస్పీ రామచంద్ర రావు అద్వర్యంలో రాయచోటి సి.ఐ. యం. సుధాకర రెడ్డి , రాయచోటి అర్బన్ పిఎస్ భక్తవత్సలం లు దాడిలో పాల్పడిన వారిలో ఆరు గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి, కోర్టులో హాజరు పరిచారు. ముద్దాయిలకు కోర్టు వారు 14 రోజులు రిమాండ్ విధించడమైనది మరి కొంత మంది పరారిలో వున్నారు. విచారణలో మే 13వ తేదీ జరిగిన సార్వత్రిక ఎన్నికలు-2024 వండాడి వెంకటేశ్వర్లు వైసిపి తరుపున జనరల్ ఏజెంట్ గా తిరిగినట్లు, ఈ క్రమంలో తెలుగుదేశం ఏజెంట్లు , వెంకటేశ్వర్లు అరుచుకొని ఉన్నారని , సదరు విషయం ను మనస్సులో వుంచుకొని ముద్దాయిలు 2024 మే 15 వ తేది రాత్రి వెంకటేశ్వర్లు పై దాడి చేయాలనే ఉద్దేశంతో వెంకటేశ్వర్లు ఇంటి కాంపౌండ్ వాల్ కు వుండిన సోలార్ వైర్లు కట్ చేసి, ఇంటిలోని రాత్రి సమయంలో అక్రమగా ప్రవేశించి ఇంటి గేటుకు వుండిన తాళం, ఇంటి కాంపౌండ్ వాల్ గల ఆ లైట్స్, కుర్చీలు, పార్క్ చేసిన జీప్ అద్దాలు పగలగొట్టినట్లు తెల్సింది. ఇలాంటి నేరాలకు పాల్పడే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, జిల్లా ఎస్పీ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అరెస్ట్ కాబడిన ముద్దాయిల వివరాలు. 1. పదిలం ప్రసాద్, వయస్సు. 30 సం!!లు, తండ్రి, రమణయ్య, కులం. యాదవ, వృత్తి. కూలి, నివాసం. జండామాను వీది, పాత రాయచోటి, రాయచోటి టౌన్, అన్నమయ్య జిల్లా2. మండ్ల సతీష్ కుమార్, వయస్సు. 35 సం!!లు, తండ్రి, లక్ష్మయ్య, కులం. వాల్మీకి, వృత్తి. వ్యవసాయం, నివాసం. వాల్మీకి స్ట్రీట్, పాత రాయచోటి, రాయచోటి టౌన్, అన్నమయ్య జిల్లా3. శివ శంకర్ ఏ శివ, వయస్సు. 33 సం!!లు, తండ్రి, అక్కులప్ప, కులం. యాదవ, వృత్తి. వ్యవసాయం, నివాసం. జండామాను వీది, పాత రాయచోటి, రాయచోటి టౌన్, అన్నమయ్య జిల్లా4. పదిలం నికేష్, వయస్సు. 24 సం!!లు, తండ్రి, తిరుపాల్, కులం. యాదవ, వృత్తి. జాబ్ సెర్చింగ్, నివాసం. జండామాను వీది, పాత రాయచోటి, రాయచోటి టౌన్, అన్నమయ్య జిల్లా5. పాలగిరి మౌల ఏ పిచ్చి మౌల, వయస్సు. 26 సం!!లు, తండ్రి, వలి, కులం. దూదేకుల, వృత్తి. డ్రైవర్, నివాసం. వేంపల్లి రోడ్, మాసాపేట, రాయచోటి టౌన్, అన్నమయ్య జిల్లా6. యాదగిరి బాలాజి ఏ షేర్ ఖాన్, వయస్సు. 34 సం!!లు, తండ్రి, చలపతి, కులం. వాల్మీకి, వృత్తి. కూలి, నివాసం. వాల్మీకి వీది, పాత రాయచోటి, రాయచోటి టౌన్, అన్నమయ్య జిల్లా వీరిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచగా కోర్టు వారు 14 రోజులు రిమాండ్ విధించారు.

# ఘనంగా శ్రీకృష్ణ గౌడ్ 52వ జయంతి వేడుకలు

### శ్రీ కృష్ణ యూత్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ..జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, మే 17 (,తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ లోని నలగండ్లలో నవ సమాజ నిర్మాణానికి కీలక పాత్ర యువతే అని, సమాజంలో ప్రత్యేక గుర్తింపు యువతకు మాత్రమే ఉంటుందని, శ్రీ కృష్ణ యూత్ 1998సం నుంచి సమాజ నిర్మాణానికి, ప్రజలకు మేలు చేసే విధంగా శ్రీ కృష్ణ యూత్ కార్యాలయం ఏర్పాటు చేసి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. వ్యవస్థాపకులు వి.జగదీశ్వర్ గౌడ్ శుక్రవారం నల్లగండ్లలోని శ్రీ కృష్ణ యూత్ కార్యాలయంలో నందు శ్రీకృష్ణ గౌడ్ 52వ జయంతిని పురస్కరించుకుని గ్రామ సభ్యులు, యూత్ సభ్యులు, నియోజకవర్గ నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బాలరాజు ముదిరాజ్, శ్రీ కృష్ణ యూత్ ప్రెసిడెంట్ ఆదిత్య ముదిరాజ్, మాజీ అధ్యక్షులు ప్రదీప్, భాస్కర్, జయ సాయి, సభ్యులు మధు యాదవ్, శివనంద్ రెడ్డి, సాయిరాజ్, సతీష్, నియోజకవర్గ నాయకులు రామారావు, చంద్ర రెడ్డి, రాజీ రెడ్డి, గోపాల్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు, భ్రూణ హత్యలు నివారించాలి

### స్కానింగ్ సెంటర్లను క్షుణ్ణంగా తనిఖీచేయాలి
### లింగ నిర్ధారణపై వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి
### కళాశాలల్లో అవగాహన క్యాంప్ నిర్వహణ.
### .కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



శేరిలింగంపల్లి, మే 17 (తరణం ప్రతినిధి):హైదరాబాద్ జిల్లాలో స్కానింగ్ సెంటర్లలో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హెచ్చ రించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి మల్టీమెంబర్ అప్రోపియట్ అథారిటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ..హైదరాబాద్జిల్లాలోని ప్రతి స్కానింగ్ సెంటర్ ను జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీ చేయాలని, తనిఖీ చేసి నప్పుడు ఫొటోలు కూడా తీయాలని, ఫారం-ఎల్లపుడు తప్పనిసరిగా చెక్ చేయాలని, అనుమానం ఉన్న స్కానింగ్ సెంటర్లను గుర్తించి వాటిపై డేకాయ్ ఆపరేషన్లు నిర్వహించి లింగనిర్ధారణ పరీక్షలు నిర్వ హించే వారిపై కఠిన చర్యలు తీసుకోవా లన్నారు. యుక్త వయసులో ఉన్న యూవతకు గర్భస్థ లింగనిర్ధారణ నిషేధ చట్టమ గురించి అవగాహన కలిపించాలని అన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి యువతకు గర్భస్థ లింగనిర్ధారణ నిషేధిత చట్టం గురించి అవగాహన కల్పిం చాలన్నారు. యుక్త వయసులో వచ్చే మార్పులపై అన్ని కళాశాలల్లో యువతక అవగాహన కల్పించాలని తెలిపారు. భృణ హత్యలను నివారించి, హైదరా బాద్ జిల్లాలో బాలికల నిష్పత్తి పెరిగేవిధంగా చూడాలని కోరారు. ఈసమావేశంలో హైదరాబాద్ 3వ మెట్రోపాలిటీ సెషన్స్ జడ్జీ ఏ. కుమార స్వామి, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్, అడిషనల్ డీసీపీ జి. మనోహర్, డాక్టర్ జయమాలిని, ఎంసీహెచ్ ప్రోగ్రాం ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ సేవారత్న బిరుదు అందుకున్న..కంజర్ల కృష్ణమూర్తి చారి



పఠాన్ చేరు, మే 17 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని భేల్ హెచ్ఐజి కి చెందిన కంజర్ల కృష్ణమూర్తి చారి, కే కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ తరపున చేసిన వివిధ సామాజిక సేవలను గుర్తించి బుధవారం 15 మే, 2024 న హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం నిర్వహించిన విశ్వబ్రాహ్మణ ప్రజ్ఞ విశిష్టులకు గౌరవ బిరుదు ప్రధా నోత్సవంలో, విశ్వ సేవారత్న బిరుదుతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ బ్రహ్మశ్రీ సిరికొండ మధుసూదనా చారి, విశ్వ జ్యోతిర్ లింగ పీఠాధిపతి రామడుగు నరసింహ చార్యులు, ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు డాక్టర్ వేములవాడ మదన్మోహన్ ఆచారి, కమిటీ సభ్యులు చొల్లేటి కృష్ణమాచారి, రాగి ఫణి రవీంద్ర చారి ఘనంగా నిర్వహించారు. కంజర్ల కృష్ణమూర్తి చారి చేసిన సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ ఆచారి, కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల నిర్మాణాలు వరి ధాన్యం కొనుగోలు సక్రమంగా చేపట్టాలి జిల్లా కలెక్టర్ ఆదేశం





నిర్మల్ మే 17(తరణం బ్యూరో )అమ్మఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులన్నీ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, అలాగే వరి ధాన్యన్ని సక్రమంగా కొనుగోళు జరగాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నిర్మల్ గ్రామీణ మండలంలోని కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యత ప్రమాణాలు పాటించి జూన్ 5వ తేదీ లోపు పనులన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లకు నీటి సరఫరా, స్లాబ్ ల మరమ్మతులు, ప్రహరీ గోడల మరమ్మత్తులు, వంటి పనులను చేపట్టాలని సూచించారు. పనులు పూర్తి కావడానికి ముందు పూర్తయిన తర్వాత ఫోటోలతో కూడిన వివరాల నివేదికలను పంపాలని ఆదేశించారు. పనుల నిర్వహణకు గ్రామంలో గల మహిళా సంఘాల సహకారం తీసుకోవాలని సూచించారు. ఇన్చార్జిగా కేటాయించబడిన అధికారి పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు.అనంతరం నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి కొనుగోలు ప్రక్రియ నిరంతరం కొనసాగాలని అధికారులను ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని తెలిపారు. అకాల వర్షాలు కురుస్తున్నందున వరి ధాన్యాలు తడవకుండా ఉండేందుకు రైతులకు సరిపడినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యపు సంచుల కొరత రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వారి ధాన్యపు వివరాలను కచ్చితంగా ట్యాబ్ ఎంట్రీ చేయాలని ఆదేశించారు. వరి కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, అవసరమైతే లారీలు, కూలీల సంఖ్యను పెంచాలని తెలిపారు. వరి కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు మాత్రమే రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. ప్యాడీ క్లీనింగ్ మిషన్ల ధాన్యాన్ని శుభ్రపరిచే విధంగా అధికారులు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ఆ తర్వాత... లక్ష్మణ చందా మండలంలోని పిచర గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 5 లోపు పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చేపట్టబోయే పనులు నాణ్యంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమాలలో డి ఈ ఓ రవీందర్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డీఎం శ్రీకళ, జిల్లా సహకార శాఖ అధికారి నర్సయ్య, ఎంపిడిఓ లు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన వడ్ల నందు



వికారాబాద్ మే 17 ( తరణం బ్యూరో) వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ వడ్ల నందు.

వికారాబాద్ జిల్లా మండలంలోని బంటారం మండలం పరిధిలోని బోపునారం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త బోయిని నరేష్ ప్రమాదానికి గురై హైదరాబాద్లోని మెడిటెక్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలియగానే హాస్పిటల్ కి వెళ్లి కార్యకర్తను పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసుకుని వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆర్థిక సహాయం అందించారు

# ఫ్రీ రేషన్ స్కీమ్ పై ఖర్గేకు నాలెడ్జ్ లేదు

### ..కొండా విశ్వేశ్వర్ రెడ్డి



శేరిలింగంపల్లి, మే 17 (తరణం ప్రతినిధి):ఫ్రీ రేషన్ బియ్యం స్కీమ్ పై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు అవగాహన లేదని బీజేపీ నేత, చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బీజేపీ స్టేట్ ఆఫీస్ లో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు..ప్రతి వ్యక్తికి ఏటా 73 నుంచి 80 కిలోల బియ్యం అవసరం. కానీ, ఖర్గే ఏమో నెలకు పది కిలోలు ఇస్తామంటున్నరు. అలా చూసుకుంటే సంవత్సరానికి 120 కిలోల బియ్యం అవుతాయి. అవసరానికి మించి బియ్యం ఇస్తే ప్రజలు ఏం చేసుకుంటారు. ఎక్కువైన 40 కేజీల బియ్యాన్ని ఎడ్లకు వేస్తారా, బర్లకు వేస్తారా.. కోళ్లకు దాణా చేస్తారా..లేకుంటే దాంతో ఆల్కాహాల్ తయారు చేస్తారా? ప్రజా అవసరాలపై ఖర్గేకు అవగాహన లేదు. మేం ఐదు కిలోలు ఇస్తే మేం పది కిలోలు ఇస్తామంటున్నరు. సీనియర్ రాజకీయ నేతగా ఉండి ఇలా మాట్లాడొచ్చా అని ప్రశ్నించారు. బాధ్యతగా మాట్లాడితేనే ప్రజలు మెచ్చు కుంటారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి తెలుసుకుని హామీలు ఇవ్వాలని సూచించారు. ఆరు గ్యారంటీల్లో ఎక్కువ శాతం కేంద్రం నుంచి వచ్చిన నిధులే ఉన్నాయని తెలిపారు.

# ఈసారి ముందుగానే నైరుతి రుతుపవనాలు



శేరిలింగంపల్లి, మే 17 (తరణం ప్రతినిధి):హైదరాబాద్ ఈసారి రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ముందుగానే వచ్చేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెలాఖరు నాటికి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకుతాయని, ఆ తర్వాత నాలుగైదు రోజులలోనే తెలంగాణలోకి ప్రవేశించే – అవకాశం ఉందని గురువారం పేర్కొంది. పోయినేడాది ఎలీనినో ప్రభావానికి తోడు బిపర్ జాయ్ తుఫాను కారణంగా రుతుపవనాలు రాష్ట్రంలోకి చాలా ఆలస్యంగా ప్రవేశించాయి. అప్పుడు జూన్ మూడో వారంలో వచ్చాయి. అయితే ఈసారి అలాంటి పరిస్థితి ఉండదని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారు. ప్రస్తుతం పసిఫిక్ మహాస ముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రతలు తగ్గుతుండడం, లానినా పరిస్థితులు బలపడుతుండడంతో రుతుప వనాలు కూడా త్వరగానే బలపడుతున్నాయని అం టున్నారు. ఈ లెక్కన మన రాష్ట్రంలోకి జూన్ తొలివారం లోనే నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయన్న అంచనాలు ఉన్నాయి. వాతావరణ పరిస్థితులు ఇలాగే అనుకూలిస్తే ఈసారి వానాకాలం మంచి గవుతుందని, వర్షపాతం మెరుగ్గా ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

18.05_Thur-Tharanam 1-8.qxd 5/17/2024 8:24 PM Page 6



# 45 రోజుల పసికందుకు అరుదైన శస్త్ర చికిత్స

## చికిత్సను విజయవంతంగా నిర్వహించిన మెడికోవర్ వైద్యులు



శేరిలింగంపల్లి, మే 17 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పొత్తికడుపు వాపు, వాంతులతో బాధపడుతున్న 45 రోజుల పసికందుకు మెడికవర్ ఉమన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ వైద్యులు పాప సమస్యను గుర్తించి మెరుగైన శస్త్రచికిత్స నిర్వహించారు. పొత్తికడుపు వాపు, వాంతులతో బాధపడుతున్న 45 రోజుల పసికందును మెడికవర్ ఉమన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ కు తీసుకువచ్చారు. అక్కడ డాక్టర్ మధు మోహన్ రెడ్డి సీనియర్ పీడియాట్రిక్ సర్జన్ శిశువుకి తగిన పరీక్షలు నిర్వహించారు. ఆ పరీక్షలలో శిశువు మూత్ర వ్యవస్థ, వెన్నెముక సమస్య, ఆమె జననేంద్రియ ప్రాంతానికి సంబంధించిన సమస్యలు వెల్లడైంది. శిశువుకు యోని తెరవకుండా, కాళ్ల మధ్య భాగంలో ఒకే ఓపెనింగ్ ఉన్నట్లు కనుగొనబడింది. ఈ పరిస్థితిని యోని అట్రేసియా అని పిలుస్తారని వైద్యులు తెలిపారు. ఆమె పాయువు ముందు వైపు అసాధారణ స్థితిలో ఉన్నట్లు కనుగొనబడింది. పాప కిడ్నీని మూత్రాశయంతో కలిపే ట్యూబలలో సమస్యలు ఉన్నాయని, దీని వల్ల కిడ్నీలు, మూత్ర వ్యవస్థలో వాపు ఏర్పడిందని పరీక్షల్లో తేలింది. అదనంగా, ఆమె పొత్తికడుపు యొక్క స్కాన్ వెన్నెముక అసాధారణతలతో పాటు ఆమె కటిలో ద్రవం పేరుకుపోయినట్లు సూచించింది. శిశువు యొక్క గుండె పనితీరు మాత్రం బాగున్నది. దీంతో వైద్యులు మొదట ఆమె తన మూత్రాశయం (సిస్టోస్కోపీ) పరీక్షించడానికి ఒక చిన్న కెమెరాను ఉపయోగించారు. ఆ తర్వాత అనస్థీషియా కింద లాపరోటమీ అనే సర్జరీ చేశారు. ఆమె యోని ప్రాంతం యొక్క పునర్నిర్మాణంతో పాటు ఆమె యోని వెనుక భాగంలో కొత్త ఓపెనింగ్ సృష్టించబడింది, అనంతరం యోనిలోపల పేరుకు పోయిన పొడిబారిపోయిందని. ఈ అరుదైన సర్జరీకి ఐదు గంటల సమయం పట్టిందని వైద్యులు తెలిపారు. అయితే పాపకు శస్త్రచికిత్స విజయవంత మైందని, ఎటువంటి సమస్యలు లేవని వైద్యులు చెప్పారు. అనంతరం డాక్టర్ మధు మోహన్ రెడ్డి మాట్లాడుతూ..పుట్టినప్పుడు కొన్ని నెలలు వరకు శిశువు యోని ద్వారా ద్రవము కారిపోతుంది, కానీ ఈ పాపకు యోని రంధ్రం లేనికారణంగా ద్రవము అంత యోనిలో ఉండటం వల్ల ఆమె పొట్ట భాగము పెద్దగా అయ్యి దానివల్ల పాపకు కడుపులో నొప్పి, కిడ్నీలు, ఇతర భాగాలను నొక్కడం జరుగుతుంది. దానివల్ల కిడ్నీల ఇన్ఫెక్షన్ రావడం జరిందని. అనంతరం ద్రవము పూర్తిగా పనితీరు పాడవడం, మూత్రం మొదలైన సమస్య లతో బాధపడుతుంది. సరైన సమయంలో శిశువుకి తగిన పరీక్షలు వల్ల యోని రంధ్రం లేదు గుర్తించడం జరిగింది. తల్లిదండ్రులకి శిశువు యొక్క వివరించడంతో వారు అంగీకరించడం జరిగింది. ఈ సర్జరీ గైనకాలజిస్ట్ డాక్టర్ వరలక్ష్మి సహకారంతో ఖచ్చితత్వంతో 2.5 సెంటీమీటర్ లో యోని యొక్క పునర్నిర్మాణ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం వైద్యులు వెల్లడించారు. శిశువు తల్లి తండ్రులు మాట్లాడుతూ.. అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన సమావేశంలో మాట్లాడుతున్న వైద్యులుడాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది కలిగిన మెడికవర్ ఉమన్ అండ్ చైల్డ్ ఆసుపత్రి వైద్య బృంధం వల్లనే ఈ రోజు మా పాపని కాపాడుకోగలిగాము. అని వారు అన్నారు. అందుకు డాక్టర్ మధు మోహన్ రెడ్డికి, డాక్టర్ జనార్ధనరెడ్డి లకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోనోటాలజీ, పీడియాట్రిక్స్ విభాగం అధిపతి డాక్టర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ మధు మోహన్ రెడ్డి, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ వరలక్ష్మి, సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్ డాక్టర్ జనార్దన్ రెడ్డి, అనస్థీషియాలజీ విభాగం డాక్టర్ సంధ్య, హర్షిత, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యల్లటూరు పుట్టినరోజు వేడుకలు



రాజంపేట.మే.17 (తరణం ప్రతినిధి) జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం రాజంపేటలో ఘనంగా నిర్వహించారు. ఎల్లటూరు అభిమానులు ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు, కుల మతాలకతీతంగా ప్రజాసేవ చేయగలిగే సేవా తత్పరుడు యల్లటూరు శ్రీనివాసరాజు అని కొనియాడారు. ఆయన పుట్టినరోజు వేడుకలు పేదల మధ్య జరుపుకోవడం సంతోషకరంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ వెంకట నాగేశ్వర రాజు, ఆసుపత్రి సిబ్బంది, జనసేన నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

# పలకరించిన తొలకరి వర్షాలు.

## ఖరీఫ్ సాగుకు ఎంతో అనుకూలం.
## తడిసి ముద్దైన పుడమి తల్లి.
## హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు.



మదనపల్లె మే 17, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తొలకరి వర్షాలు పలకరించాయి. గత వారం రోజులుగా మదనపల్లి డివిజనులో కురుస్తున్న వానలు ఖరీఫ్ సాగుకు ఎంతో అనుకూలంగా మారనున్నాయి. దీంతో అన్నదాతల ఇంట ఆనందం వెల్లి విరిసింది. ఏడాది కాలం పాటు సరైన వర్షాలు లేక కరువు ఛాయలు ఏర్పడ్డాయి, భూగర్భ జలాలు అడుగంటి వ్యవసాయ బోర్లు నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతన్నల్లో ఆశలు చిగురించాయి. ఖరీఫ్ సాగుకు అన్నదాతలు సిద్ధమయ్యారు. ముఖ్యంగా తంబళ్లపల్లి, మదనపల్లి, పీలేరు నియోజకవర్గాలలోని మండలాలలో భారీ వర్షాలు నమోదయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలతో వంకలు సాగి,చిన్న చిన్న కుంటలు సైతం నిండిపోయి భూగర్భ జలాలు మట్టం పెరిగడం తో ఎండి పోయిన చెరువులు, కుంటల గుంతల్లోకి నీరు చెరి జల కళ సంతరించెకోంది. అంతేకాకుండా భారత వాతావరణ శాఖ ప్రజలకు శుభవార్త చెప్పింది. ఈ ఏడాది నైరుతి రుతు పవనాలు ముందుగానే దేశంలో ప్రవేశిస్తాయని, జూన్ 1 నాటికి కేరళ తీరాన్ని తాగుతాయని చెప్పడంతో వర్షాలు సాధారణం కంటే ఎక్కువగా కురిసే అవకాశం నిపుణులు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు,అటు వ్యవసాయానికి, తాగునీటి సమస్యను తీరుస్తాయనడంలో ఎటువంటి సందేహము లేదు.

# సచివాలయ సిబ్బంది సేవలను కౌంటింగ్ విధులకు వినియోగించుకోవడం లేదు

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కర్నూలు, మే 17: తరణం బ్యూరో జూన్ 4వ తేదీన నిర్వహించనున్న ఎన్నికల కౌంటింగ్ కు సచివాలయ సిబ్బంది సేవలు వినియోగించుకోవడం లేదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.కౌంటింగ్ విధులకు ప్రభుత్వ ఉద్యోగులు తగినంత మంది ఉన్నారని,అదనంగా సచివాలయ సిబ్బంది కౌంటింగ్ విధులకు అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఈ ప్రకటనలో స్పష్టం చేశారు.

# శ్రీ పెనుసుల లక్ష్మీ నరసింహ స్వామి గోశాలలో పుట్టినరోజు వేడుకలు



సిద్ధవటం మే17 (పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం మండలం శాఖరాజు పల్లి గ్రామపంచాయతీ మోదిన్ సాహెబ్ పల్లె నందు గురువారం రాత్రి శ్రీ పెను శిల లక్ష్మీ నరసింహ గోశాలలో లక్ష్మీ కళ, సునీల్ దంపతుల కుమారుడు(1 సంవత్సరం) సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధినేత నరసింహ స్వామి మాట్లాడుతూ గోశాలలో జన్మదిన వేడుకలు జరుపుకున్న సతీష్ కుమార్ కు నిండు నూరేళ్లు భగవంతుని ఆశీర్వాదం ఉండాలని ఆయన అన్నారు పవిత్రమైన గోశాల నందు సకల దేవతల ఆశీర్వాదం తప్పకుండా ఉంటుందని భవిష్యత్తులో మంచి గుణవంతుడుగా ఉంటాడని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు

# దర్శనానికి వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు కల్పించాలి

## - మండల ప్రత్యేక అధికారి యదు భూషణ్ రెడ్డి, బద్వేల్ ఆర్డీవో ఆకుల వెంకటరమణ



బ్రహ్మంగారి మఠం, మే 17(తరణం విలేఖరి) :ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠం నందు బ్రహ్మంగారి 331 ఆరాధన గురుపూజా మహోత్సవాల్లో భాగంగా మఠం ఉత్సవాలను మండల ప్రత్యేక అధికారి యదుభూషణ్ రెడ్డి, బద్వేల్ ఆర్డీవో వెంకటరమణ, దేవదాయ శాఖ ఏసి, మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పరిశీలించడం జరిగింది. వివిధ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో రానున్న భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని దర్శనానికి వెళ్లే క్యూ లైన్, కేశఖండన ప్రాంతంతో పాటు మంచినీటి సౌకర్యం వసతి గదులలో పరిశీలించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పలు ప్రభుత్వ శాఖల అధికారులతో ఆరాధన ఉత్సవాల ఏర్పాట్లపై చర్చించడం జరిగింది. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే వేలాది మంది భక్తులకు కనీస వసతులు కల్పించడంలో యాజమాన్యం తోపాటు రెవెన్యూ పంచాయతీ పోలీసు శాఖ, అగ్నిమాపకశాఖ, విద్యుత్ శాఖ, రవాణా శాఖల సమన్వయంతో ఉత్సవాలకు వచ్చే భక్తులకు సేవలందించాలన్నారు. బ్రహ్మం సాగర్ ప్రాజెక్టు వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, బస్సులు ఆగిన ప్రాంతం నుండి వృద్ధులను, వికలాంగులను, టెంపుల్ వరకు ఆటోల ద్వారా వారిని చేరవేయాలి అన్నారు. చివరి రోజు రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. మఠం ప్రాంగణంలోనూ, మఠం వెలుపల కూడా భక్తులకు నీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యస్ఐ విద్యాసాగర్, ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప, స్థానిక డిప్యూటీ తాహసిల్దార్ జాన్సన్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ కు ముడిసరకు వచ్చేలా చూసిన వారందరికీ కృతజ్ఞతలు

## విశాఖ ఉక్కు సీఎండీ అతుల్ భట





(విశాఖపట్నం.మే 17,తరణం ప్రతినిధి)ఎన్నో ఇబ్బందులు పడుతున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ఆదానీ గంగవరం పోర్టులో నిల్వ ఉండిపోయిన ముడిసరకు వచ్చేలా చేసిన వారందరికీ విశాఖ ఉక్కు సీఎండీ అతుల్ భట్ ఓ ప్రకటన లో కృతజ్ఞతలు తెలియజేశారు.గత నెల 12వ తేదీ నుంచి గంగవరం కార్మికులు సమ్మెలోకి వెళ్లడంతో ప్లాంట్లో ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం కనబర్చిన విషయం తెలిసిందే. సమస్య పరిష్కారంలో విశేష పాత్ర పోషించిన జిల్లా యంత్రాంగంతో పాటు ఉక్కు అధికారుల సంఘం (సీ), కార్మికులు, ఉద్యోగులు, నేతలతో పాటు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి, సెయిల్ యాజమాన్యానికి అతుల్ భట్ ధన్యవాదాలు తెలిపారు.ఎన్ని ఇబ్బందులున్నా తామున్నామంటూ సహకరించిన విశాఖ పోర్టు, ఈపీడీసీఎల్కు తామెదుర్కొంటున్న సమస్యను లోకానికి తెలియజేసిన మీడియాకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఇకపై తాము మరింత ఉత్పత్తి పెంపునకు కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా ఆ ప్రకటనలో హామీ ఇచ్చారు.

# టిడిపి కార్యకర్త సునీల్ ను పరామర్శించినచెన్నంశెట్టి మురళి,వాహిద్



కడప మే 17 (తరణం ప్రతినిధి)సిద్ధవటం దగ్గర తెలుగుదేశం కార్యకర్త సునీల్ కు యాక్సిడెంట్ జరిగింది.కడప నగరంలో తెలుగుదేశం పార్టీ 32 వ డివిజన్ లో సునీల్ జిల్లా అధికార ప్రతినిధి తెలుగుదేశం పార్టీ చెన్నంశెట్టి మురళి కృష్ణ, వహీద్ లు పరామర్శించారు. ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు,శ్రీనివాస్ రెడ్డి గారితో సునీల్ ను మాట్లాడించారు. కార్యకర్తలకు ఎప్పుడు ఏం జరిగినా తెలుగుదేశం పార్టీ కడప ఇన్చార్జ్ మాధవ రెడ్డి అందుబాటులో ఉంటారని తెలిపారు. పరామర్శించిన వారిలో విజయ్, శ్రీధర్, , బుకారి, సాయి లు ఉన్నారు.

# నేను అనే మాట ప్రతి అవసరానికీ వస్తుంది.

### -డి.జె.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రెటరీ విజయ్ కుమార్.



హైదరాబాద్ మే 17 (తరణం బ్యూరో) నేను అనే మాట ప్రతి అవసరానికీ వస్తుంది.నాది అనేది ఆశించి సాధించిన ప్రతిదానితో మోహాన్ని కలిగిస్తుంది అని డి.జె.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రెటరీ విజయ్ కుమార్ అన్నారు.ఎప్పటికైనా నేనులోని నిజాన్ని తెలుసుకోగలిగితే అప్పటి నుంచి నేను స్థానంలో మనం చేరుతుంది. ఆ స్థాయిని చేరడమే జీవిత లక్ష్యం. మానవ జీవితం ఎవరూ కోరకుండానే వస్తుంది. వచ్చినదాన్ని సద్వినియోగం చేసుకోవాలి. నిర్దేశించిన జీవిత లక్ష్యాలను చేరుకోవాలి.మానవ జీవిత లక్ష్యం మోక్ష ప్రాప్తి (జనన మరణ చక్రం నుంచి విడుదల) అని భగవద్గీత, ఉపనిషత్తులు, బ్రహ్మ సూత్రాలు (ప్రస్థాన త్రయం) చెబుతున్నాయి. బ్రహ్మానుభవం పొందడమే మోక్షమని జగద్గురువు శంకరాచార్య తమ వివేక చూడామణిలో చెప్పారు. సామాన్య మానవులు వేదాంత విషయాలను అర్థం చేసుకోలేరు. జీవిత లక్ష్యమైన మోక్షం గురించి ఆలోచించే సమయం కూడా వారికి దొరకదు. ఉదయం నుంచి రాత్రి వరకు జీవన పోరాటంలో అలసిపోతారు. ఆహారం, భయం, నిద్ర, మైథునాలతో కాలాన్ని గడుపుతారు. జీవితం విలువ తెలిసి బతుకు కొనసాగిస్తే సామాన్యుడైనా ఆదర్శవంతమైన జీవితాన్ని గడపగలడు. జీవిత గమనం ఉన్నత మార్గంలో సాగాలంటే ముందుగా నేనెవరు అని తెలుసుకోవాలి. తల్లి గర్భంలో ఉన్నప్పుడే రాబోయే జీవితం గురించి ఆలోచన మొదలవుతుందని భాగవతం పేర్కొంది. హిరణ్యకశిపుడి భార్య లీలావతి కొంతకాలం నారద మహర్షి ఆశ్రమంలో గడిపింది. ఆ సమయంలో ఆమె గర్భవతి. ప్రతిరోజూ నారదుడు ఆమెకు శ్రీమన్నారాయణ మహిమలు చెప్పేవాడు. వాటిని ఆమెకన్నా శ్రద్ధగా గర్భంలోని శిశువు ప్రహ్లాదుడు విన్నాడు. జీవితం సార్థకం చేసుకొనేందుకు మార్గం భగవంతుడి శరణాగతి మాత్రమేనని తెలుసుకున్నాడు. జన్మించిన తరవాత దాన్ని అనుసరించాడు. తల్లి గర్భంలో ఉన్న జీవికి పూర్వజన్మస్మృతి ఉంటుందని కొందరు చెబుతారు. జన్మించిన తరవాత తల్లిదండ్రులు, బంధువులు చుట్టూ చేరి తల్లి, తండ్రి, తాత, అమ్మమ్మ, బాబాయి... అంటూ ఈ జన్మలోని బంధుత్వాలతో పెనవేస్తారు. సంసారమనే అజ్ఞానంలో చిక్కుకుని మనిషి దారి తెలియని మోహంలో జీవితాంతం నేనెవరు అని వెతుకుతూనే ఉంటాడు.తనలో, ప్రతివారిలో, అణువణువునా ఉన్న చైతన్య స్వరూపం భగవంతుడేనని తెలుసుకుంటే చాలు- 'నేను' ఎవరో తెలుస్తుంది. అందరిలో ఉన్న పరమాత్మ నాలో నేనుగా ఉన్నాడు. నేను అనే స్వార్థం నుంచి అందరం అనే విశాలమైన భావనే భగవంతుడి విశ్వరూప సందర్శనం. విశాల భావాలు కలగాలంటే హృదయాన్ని పూర్తిగా ప్రేమతో నింపాలి. చేతులతో సేవ, అందరి మేలు కోరే ప్రియమైన మాట చాలు... అవే నేను అనే అహాన్ని అణచివేసే ఔషధాలు ప్రేమ విశ్వాన్నే జయించగలిగినప్పుడు వ్యక్తిలోని అతి చిన్నదైన నేను అనే అహంకారాన్ని గెలవలేదా అంటారు వివేకానంద. సర్వాన్ని ప్రేమించగలిగితే నేనును జయించడం తేలిక. ప్రేమ ఒక్కటే నేను అనే అహంకారాన్ని గెలిచే ఏకైక సూత్రం..! మనం శుభం అందరికీ జరగాలని మనసా,వాచా,కర్మేణా త్రికరణ శుద్ధిగా వాంఛిస్తే అదే జరుగుతుంది. 'యద్భావం తద్భవతి' అన్నారు పెద్దలు అందుచేత అందరికీ మంచి మాత్రమే జరగాలని కోరుకుందాం.సమస్త మానవాళి సుఖసంతోషాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో సుఖంగా జీవించాలని ఆశిస్తున్నారని అన్నారు.

# అరవింద సమేత' విషయంలో ఆ బాధ ఉండేది:

### ఈషా రెబ్బా



ఇంటర్నెట్ డెస్క్: 'మే 17. (తరణం బ్యూరో)అరవింద సమేత' విషయంలో తనకు బాధ ఉండేదని ఈషా రెబ్బా అన్నారు. ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. ఎన్టీఆర్ హీరోగా త్రివిక్రమ్ తెరకెక్కించిన ఆ సినిమాలో ఈషా నటించిన సంగతి తెలిసిందేతొలుత యాక్ట్ చేసేందుకు ఆసక్తి చూపలేదన్నారు. "నేను నటించిన తొలి పెద్ద చిత్రం 'అరవింద సమేత'. టీమ్ నన్ను సంప్రదిస్తే నటించేందుకు నేను ఆసక్తి చూపలేదు. లీడ్ క్యారెక్టర్ చేయాలనుందని చెప్పా. 'ఇందులో మీదీ ప్రధాన పాత్రే' అని దర్శక, నిర్మాతలు అన్నారు. కొన్ని రోజుల తర్వాత అంగీకరించా. నాపై ఓ పాట కూడా చిత్రీకరించాలని ప్లాన్ చేశారు. కానీ, అది జరగలేదు. ఇంకొన్ని సీన్స్ ఎడిటింగ్‌లో తొలగించారు. సెకండ్ లీడ్ అని ప్రకటిస్తానని చెప్పారు. అదీ వీలుపడలేదు. వీటికి కారణమేంటో తెలియదు. ఈ విషయంలో బాధ ఉండేది. కానీ, ఎన్టీఆర్‌తో కలిసి నటించడం, త్రివిక్రమ్ దర్శకత్వంలో వర్క్ చేయడం ఆనందాన్ని ఇచ్చింది. ఈ సినిమా కోసం బైక్ డ్రైవింగ్ చేయడం నేర్చుకున్నా. ఇలా చాలా మంచి జ్ఞాపకాలున్నాయి.సినిమా చూశాక కొందరు ఫోన్ చేసి 'ఈ సినిమాలో మీ రోల్ పెద్దగా ఏం లేదండీ' అని అన్నారు. పూర్తి నెగెటివ్‌గా చూశారే తప్ప పాజిటివ్ కోణంలో ఏం చూడలేదు. సోషల్ మీడియా వేదికగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఇచ్చిన సపోర్ట్‌ని మరిచిపోలేను" అని ఈషా రెబ్బా పేర్కొన్నారు.

# టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా ప్రభాస్ పోస్ట్.

### . ఆ ప్రత్యేక వ్యక్తి ఎవరు




ఇంటర్నెట్ డెస్క్: మే 17 (తరణం బ్యూరో)టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్ పెట్టిన ఇన్‌స్టా పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. చాలా అరుదుగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆయన ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టారు.దీంతో అది టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. 'డార్లింగ్స్.. ఎట్టకేలకు మన జీవితంలోకీ ఓ ప్రత్యేక వ్యక్తి రాబోతున్నారు. వెయిట్ చేయండి' అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో చెప్పిన ప్రత్యేక వ్యక్తి ఎవరంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. దానికి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను ఫ్యాన్స్ ఎక్స్‌లో షేర్ చేస్తున్నారు. ఆయన నటిస్తోన్న 'కల్కి' సినిమాలో కమల్ హాసన్ లుక్ రిలీజ్ చేయనున్నట్లు టాక్. ఈ సినిమా ప్రమోషన్స్ కోసమే ఈ పోస్ట్ పెట్టినట్లు సమాచారం.తనకు కమల్ హాసన్ అంటే ఎంత ఇష్టమో ప్రభాస్ ఇప్పటికీ చాలా సార్లు చెప్పారు. ఆయన ఈ సినిమాలో భాగమైనట్లు వెల్లడించినప్పుడు కూడా ఆనందంతో పోస్ట్ పెట్టారు.. "నా హృదయంలో శాశ్వతంగా నిలిచిపోయే క్షణం. కమల్ హాసన్ లాంటి లెజెండరీ నటుడితో కలిసి పనిచేయడం నాకు దక్కిన గౌరవంగా, అదృష్టంగా భావిస్తున్నా" అని అన్నారు. ఇప్పుడు కూడా ఆయన కోసమే ప్రభాస్ ఈ పోస్ట్ పెట్టినట్లు అర్థమవుతోంది. మరికొందరు మాత్రం ఆయన పెళ్లి గురించి పెట్టారని చర్చించుకుంటున్నారు.ఆ రూమర్స్‌కు చెక్ పెట్టిన నిర్మాణ సంస్థ.. 29'పై క్లారిటీప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రానున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ 'కల్కి 2898 ఏడీ'. ఇందులో కమల్‌హాసన్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. ప్రభాస్‌కు జోడీగా దీపిక పదుకొణె నటిస్తుండగా పశుపతి, దిశాపటానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఆ రూమర్స్‌కు చెక్ పెట్టిన నిర్మాణ సంస్థ.. '



ఇంటర్నెట్ డెస్క్: మే 17 (తరణం బ్యూరో) స్టార్ డైరెక్టర్ రాజమౌళి దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఓ సినిమాలో నటించనున్న విషయం తెలిసిందే.ఈ క్రేజీ ప్రాజెక్ట్ ( %రావీడీ%29 ) ఎప్పుడు మొదలవుతుందా అని సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. దీనికి సంబంధించిన చిన్న విషయం బయటకు వచ్చినా అది క్షణాల్లో వైరల్‌గా మారుతోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్ కాస్టింగ్ గురించి ఓ వార్త సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతుంది. దీనిపై నిర్మాణ సంస్థ క్లారిటీ ఇస్తూ నోట్ రిలీజ్ చేసింది.'రాజమౌళి-మహేశ్‌బాబు ప్రాజెక్ట్‌కు సంబంధించిన నటీనటుల ఎంపికపై రకరకాల వార్తలు వస్తున్నాయి. కొన్ని ఆంగ్ల వెబ్‌సైట్స్‌లో వెలువడిన కథనాలు మా దృష్టికి వచ్చాయి. కాస్టింగ్ డైరెక్టర్ వీరేన్ స్వామి సినిమాలో భాగమైనట్లు రాశారు. అందులో నిజం లేదు. ఈ మూవీకి సంబంధించి ఏ అప్‌డేట్ అయినా మేమే ఇస్తాం. ప్రొడక్షన్ హౌస్ నుంచి వచ్చే అధికారిక ప్రకటనను తప్ప మరే ఇతర అప్‌డేట్‌లను నమ్మొద్దు' అని శ్రీ దుర్గ ఆర్ట్స్ పేర్కొంది.ఖాన్సార్ మరింత ఎరుపెక్కేలా.. 'సలార్2'లో మరో విలన్‌గా మలయాళ నటుడుప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌కు 'మహారాజ్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఇందులో ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ హీరోయిన్‌గా, హాలీవుడ్ ప్రముఖ నటుడు క్రిస్ హెమ్స్‌వర్త్ కీలకపాత్ర పోషించనున్నారని కూడా జోరుగా ప్రచారమవుతోంది. మరోవైపు మహేశ్‌బాబు కూడా ఈ సినిమా కోసం సిద్ధమవుతున్నారు. తన లుక్‌ను కూడా మార్చుకున్నారు.

# సైలెంట్‌గా ఓటీటీలోకి 'కృష్ణమ్మ'

### .. స్ట్రీమింగ్ ఎక్కడంటే



ఇంటర్నెట్ డెస్క్: మే 17. (తరణం బ్యూరో)వైవిధ్య కథలను ఎంచుకునే సత్యదేవ్ హీరోగా వి.వి.గోపాలకృష్ణ తెరకెక్కించిన సినిమా 'కృష్ణమ్మ' . ప్రచార చిత్రాలతో ఆసక్తి పెంచిన ఈ మూవీ ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి ఆకట్టుకుంది.ఇప్పుడీ చిత్రం సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో జఅంవశేదికగా మే17 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. అర్చన అయ్యర్ నటించిన ఈ సినిమాలో లక్ష్మణ్ మీసాల, కృష్ణ బురుగుల, అతీరా రాజ్, రఘు కుంచె కీలక పాత్రలు పోషించారు.ఆ రూమర్స్‌కు చెక్ పెట్టిన నిర్మాణ సంస్థ.. '29'పై క్లారిటీకథేంటంటే: అనాథలైన భద్ర (సత్యదేవ్), శివ (కృష్ణ బూరుగుల), కోటి (లక్ష్మణ్ మీసాల) చిన్నప్పటి నుంచి ప్రాణ స్నేహితులు. చిన్నతనంలోనే జైలు జీవితం గడిపిన శివ బయటకొచ్చాక ప్రింటింగ్ ప్రెస్ పెట్టుకుని జీవనం సాగిస్తుంటాడు. భద్ర, కోటి మాత్రం గంజాయి స్మగ్లింగ్ చేస్తుంటారు. వీళ్లంతా తమకంటూ ఓ కుటుంబం ఉండాలని ఆశ పడతారు. ఈ క్రమంలోనే మీనా (అతీరా రాజ్)తో శివ ప్రేమలో పడతాడు. ఆమె భద్రకు రాఖీ కట్టడంతో తనూ ఆమెను సొంత చెల్లిగా చూడటం మొదలు పెడతాడు. అయితే ఓసారి మీనా తల్లి ఆపరేషన్‌కు రూ.2లక్షలు అవసరమైతే.. ఆ డబ్బు సంపాదించడం కోసం భద్ర, శివ, కోటి తప్పనిసరి పరిస్థితుల్లో గంజాయి స్మగ్లింగ్ చేయడానికి సిద్ధపడతారు. అలా వాళు పాడేరు నుంచి వైజాగ్‌కు గంజాయి తీసుకొచ్చే క్రమంలో పోలీసులకు దొరికిపోతారు. సరిగ్గా అప్పుడే వాళ్లు అనుకోకుండా ఓ యువతి అత్యాచారం కేసులోనూ ఇరుక్కుంటారు. మరి ఆ తర్వాత ఏమైంది? ఆ అత్యాచారానికి గురైన అమ్మాయి ఎవరు? అన్నది సినిమా చూసి తెలుసుకోవాలి.

# ప్రభాస్, అల్లు అర్జున్ సినిమాల్లో ఛాన్స్.. వైష్ణవీ చైతన్య ఏమన్నారంటే



ఇంటర్నెట్ డెస్క్: మే 17. (తరణం బ్యూరో)ఆశిష్ , వైష్ణవీ చైతన్య జంటగా నటించిన సినిమా 'లవ్ మీ: ఇఫ్ యూ డేర్'నూతన దర్శకుడు అరుణ్ భీమవరపు తెరకెక్కించారు. దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మితమైన ఈ చిత్రం మే 25న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని గురువారం నిర్వహించారు. దిల్‌రాజు మాట్లాడుతూ.. "ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతి పంచుతుంది. అందులో సందేహం లేదు. ఎన్నికల ఫలితాల కోసం రాజకీయ నాయకులు జూన్ 4 వరకు, మేం ఈ సినిమా రిజల్ట్ కోసం ఈ నెల 25 వరకు వేచి చూడాలి" అని పేర్కొన్నారు.లి దెయ్యాన్ని ప్రేమించడమనే కాన్సెప్ట్ ప్రేక్షకులకు రీచ్ అవుతుందనుకుంటున్నారా?ఆశిష్: సినిమాని ప్రారంభించిన సమయంలో మేమూ సందేహంలోనే ఉన్నాం. 15 రోజుల చిత్రీకరణ తర్వాత ఇది తప్పకుండా ప్రేక్షకులకు రీచ్ అవుతుందనే నమ్మకం కలిగింది. ఇందులోని లవ్‌స్టోరీకి అందరూ కనెక్ట్ అవుతారు. హీరో ప్రేమించేది దెయ్యాన్ని అని ఆడియన్స్ ఫీల్ అవుతారు. కానీ, హీరో దెయ్యం అని అనుకోడు. మనిషిగానే ట్రీట్ చేస్తూ ప్రేమిస్తాడు.లి ఈ కథాలోచన ఎలా పుట్టింది?అరుణ్: మనలో చాలామంది ఎవరో ఒకరినైనా ప్రేమించి ఉంటారు. లేదంటే సెల్ఫ్ లవ్ అయినా ఉంటుంది. నిజమైన ప్రేమకు కులం, మతంలాంటి పట్టింపులు అవసరం లేదు. ప్రాణం కూడా అవసరం లేదని నాకు అనిపించింది. ఆ పాయింట్‌తోనే ఈ కథ పుట్టింది.లి 'బేబీ'తో మంచి విజయాన్ని అందుకున్నారు. 'లవ్ మీ' దాన్ని మరిపించేలా ఉంటుందా?వైష్ణవి: నటిగా'బేబీ' నాకు తొలి మెట్టు అయితే 'లవ్ మీ' రెండో మెట్టు అని భావిస్తున్నా.లి అల్లు అర్జున్ సరసన నటించే అవకాశం ఉందా?వైష్ణవి: ప్రస్తుతానికి ఏం లేదు. ఒకవేళ ఛాన్స్ వస్తే తప్పకుండా నటిస్తా.లి మీ నుంచి లేడీ ఓరియెంటెడ్ మూవీస్ ఆశించొచ్చా?వైష్ణవి: భవిష్యత్తులో చేస్తానేమో.లి 'స్పిరిట్'లో మీరు ప్రభాస్‌కు సోదరిగా నటించనున్నారని ప్రచారం జరుగుతోంది. నిజమేనా?వైష్ణవి: అవి రూమర్సే. అవకాశం వస్తే వదులుకోను.లి మీ ఫస్ట్ సెలబ్రిటీ క్రష్ ఎవరు?వైష్ణవి: రామ్ పోతినేని.

# సోన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట రాయుల పై దాడి పలువురు అరెస్ట్





నిర్మల్ మే 17(తరణం బ్యూరో ) జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశానుసారం సోన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకటరాయులపై దాడి చేశారు వెల్మల్ గ్రామంలో పేకాట ఆడుతున్న వారిని అదుపులో తీసుకొని 43 వేల 500 నగదు 11 మందిపై కేసు నమోదు అలాగే బొప్పారం గ్రామంలో 18 మందిని అదుపులో తీసుకొని 55వేల 500నగదు స్వాధీనపరుచుకున్నట్లు సోన్ పోలీసులు తెలిపారు

# అమర్నాథ్ కు బంగపాటు తప్పదు

### :కొణతాల వెంకటరావు




(అనకాపల్లి.మే17,తరణం ప్రతినిధి)రాష్ట్రానికి,ప్రజలకు,అభివృద్ధి, నిరుద్యోగ సమస్య,రైతాంగ సమస్యలను,వైసిపి ప్రభుత్వం ఏం సాధించారని పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ పార్లమెంట్ సీట్లు గెలుచుకుంటూ మని పరిశ్రమల శాఖ కోడి గుడ్డు మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు అమర్నాథ్ పై విరుచుకుపడ్డారు.2019 ఎన్నికలలో ప్రత్యేక హోదా సాధిస్తాం యువతకు ఐదు లక్షల ఉద్యోగాలతో పాటు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలు ప్రత్యేక డీఎస్సీ,ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ వంటి ప్రకటనలు చేస్తామని చెప్పి ఓట్లు దొండుకొని అధికారంలోకి వచ్చారని,వచ్చిన తర్వాత నుండి ప్రత్యేక హోదా ఊసే లేదని, రైల్వే జోన్ కు స్థలం అప్పగించలేని అసమర్థులు, ఉత్తరాంధ్ర వెనుకబడి ప్రాంతాల నిధులు కూడా ఐదు సంవత్సరాల కాలంలో సాధించలేని మీకు ప్రజలు ఓట్లు వేస్తారని ఆత్మవిశ్వాసంతో అమర్నాథ్ ప్రకటన అత్యాశ అవుతుందని అని వెంకటరావు అమర్నాథ్ పై మండిపడ్డారు.వైసిపి పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు 28 ఉన్నప్పటికీ రాష్ట్రానికి నిధులు సాధించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని,ఐదు సంవత్సరాలు కాలం జగన్ రెడ్డి పై ఉన్న కేసులు కాలయాపన చేసేలా ప్రయత్నాలు చేసుకున్నారని విభజన చట్టంలో రాష్ట్రానికి రావలసిన నిధులు వాటాలు సాధించలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం ఏదైనా ఉన్నదంటే వైసీపీ ప్రభుత్వమేనని వెంకటరావు ఎద్దేవా చేశారు.అనకాపల్లి ప్రజలు తిరస్కరించడం వల్లే గాజువాక వెళ్లి జనాలు లేక డబ్బులు ఇచ్చి ప్రచారం నిర్వహించిన అమర్నాథ రాష్ట్రంలో మరల వైసీపీ ప్రభుత్వం ఎక్కువ పార్లమెంట్ సీట్లు వస్తాయి,మరల అధికారం మాదేనని చెప్పడం మేకపోతే గంభీరం ప్రదర్శిస్తున్నారని,ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఉద్యోగులు ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువతీ యువకులు,కాంట్రాక్ట్ ఉద్యోగులు,ఆశా,అంగన్వాడి, వాలంటీర్లతో సహా జగన్ రెడ్డికి బుద్ధి చెప్పడానికి నిర్ణయం తీసుకొని ఓట్లు వేశారు.ఇక విశ్రాంతి తీసుకోవాల్సిందనని, హౌస్ అరెస్టులకు,కేసులకు, జూన్ 4 తర్వాత సిద్ధంగా ఉండాలని,వెంకటరావు వైసీపీ శ్రేణులను హెచ్చరించారు.విలేకరుల సమావేశంలో నోబెల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాంగ్రేగుల సత్యనారాయణ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సీతా జయంతి వేడుకలు



ఒంటిమిట్ట మే 17 తరణం విలేఖరి ఆంధ్ర భద్రాద్రిగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో శుక్రవారం శ్రీ సీతా జయంతి వేడుకలను ఆలయ డిప్యూటీ ఈవో నటేష్ బాబు ఆధ్వర్యంలో టిటిడి అధికారులు వైభవంగా ఆలయ రంగ మండపంలో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వీణా రాఘవాచార్యులు, మనోజ్ కుమార్, శ్రావణ్ కుమార్ శాస్త్రోక్తంగా వేదమంత్రాల నడుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారికి మల్లెపూలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా ర్యాలీ




బ్రహ్మంగారి మఠం,మే 17(తరణం విలేఖరి):ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా బి.మఠం పి.హెచ్.సి. వైద్య సిబ్బంది "వ్యాయామం చేయండి రక్తపోటును నివారించండి" "యోగాను చేయండి రక్త పోటును నివారించండి" అనే నినాదంతో పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం వైద్య సిబ్బంది యోగా నిర్వహించడం జరిగింది. 30 సంవత్సరములు పైబడిన వారికి బీపీ పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సంపత్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ పుష్పరాజ్, హెల్త్ అసిస్టెంట్లు మాధవ నాయుడు, వెంకటసుబ్బయ్య, రమణ కుమార్, యం.యల్.హెచ్.పి. లు, ఏ.యన్.యం.లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రక్తపోటును అదుపులో ఉంచుకో .. జీవన ప్రమాణాన్ని పెంచుకో ..

### -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు






కడప మే 17 (తరణం బ్యూరో) ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయమునందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు అధ్యక్షతన సమావేశము నిర్వహించారు. రక్తపోటు వ్యాధికి సంబంధించిన ప్రోటోకాల్స్ గురించి విస్తృతంగా తెలియజేయడమైనది అని ప్రతి సంవత్సరము మే 17వ తేదీన వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆదేశాలమేరకు మేరకు ప్రపంచ రక్తపోటు దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది అని అన్నారు.ఈ సంవత్సరం అనగా 2024వ సంవత్సరానికి గాను డబ్ల్యూహెచ్ఓ వారు ఇచ్చినటువంటి ప్రణాళిక "రక్తపోటును కచ్చితంగా నిర్ధారించడం దానిని అదుపులో ఉంచుకోవడం తద్వారా జీవన ప్రమాణాన్ని పెంచుకోవడం", ఈ విషయాలకు సంబంధించి సమావేశానికి హాజరైన సూపర్వైజర్లు, హెల్త్ స్టాప్, మెడికల్ ఆఫీసర్లు , ప్రోగ్రాం ఆఫీసర్లకు ఈ కార్యక్రమం యొక్క విశిష్టతను గురించి అవగాహన కల్పించడం జరిగినది అని అన్నారు.దీనితోపాటుగా ప్రతి పీహెచ్సీలోనా ఒక ర్యాలీని నిర్వహించి రక్తపోటు వ్యాధికి సంబంధించిన అంశాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడం జరిగినది అని అన్నారు. మనదేశంలో సుమారుగా 30 శాతం ప్రజలు రక్తపోటుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నారు అని ఈ వ్యాధికి కారణమైన అధిక వత్తిడి అని యాంత్రిక ఆహారపు అలవాట్లు , శారీరక శ్రమ లేకపోవడం, జీవనశైలి వీటన్నింటి గురించి ప్రజల్లో నిరంతరము అవగాహన కలిగించాలని సూచించడమైనది అని అన్నారు. 30 ఏళ్లు దాటినటువంటి ప్రతి ఒక్కరూ కనీసం నెలకు ఒకసారైనా రక్తపోటును పరీక్షించుకొని వైద్యులు సూచించిన మేరకు మందులు వాడవలసినదిగా సూచించడం అయినది అని అన్నారు. ఈ సమాచారాన్ని తగినంత ఎక్కువ మందికి చేరేలా చర్యలు తీసుకోవలసినటువంటి బాధ్యత మన అందరి పైన ఉంది అని తెలియజేశారు. ప్రస్తుతం దీనికి సంబంధించి మన జిల్లాలో 30 ఏళ్లు పైబడినటువంటి వారందరికీ ఎన్సిడి 2.0 నందు హైపర్ టెన్షన్ , దయాబెటిస్ స్క్రీనింగ్ నిర్వహించారు అని అన్నారు.ఈ సమావేశము నందు డా. ఉమా మహేశ్వర కుమార్ జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి, డాక్టర్. ఏస్. రమేష్, ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్, డాక్టర్ బి . సునీత జిల్లా కంటి వెలుగు కోఆర్డినేటర్, . మనోరమ జిల్లా మలేరియా అధికారి, డి. భారతి డెమో, డి రమణమ్మ డిప్యూటీ డెమో మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్రైడే ను డ్రైడేగ పాటించాలి

### -డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి




పెండ్లిమర్రి మే 17 (తరణం విలేకరి)నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధి లోని నందిమండలం -1 సచివాలయం పరిధిలో డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఫ్రైడే-డ్రై డే కార్యక్రమం లో భాగంగా ప్రజలకు ఫ్రై డే ను డ్రై డ్డే గా పాటించాలని పిలుపునిచ్చారు. కీటక జనీత వ్యాదులైన మలేరియా, డెంగీ, చికెన్ గన్య, ఫైలేరియా వ్యాదులు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని ఇవి నాలుగు దశలలో వృద్ధి చెందుతాయని ప్రతి శుక్రవారం ఇండ్లల్లో ఉన్న తోట్లు, కుండలు,,కూలర్స్, టైర్స్, రోళ్లు, టెంకాయ చిప్పలు మొదలగు వాటిని సుబ్రముగా చేసుకొంటూ ఉండడము వలన కీటక జనిత వ్యాదులను అరికట్ట వచ్చని తెలిపారు. నీళ్లు నిలువ ఉన్న చోట అబేట్ ద్రావణము తో పిచికారి చేయించాలని అన్నారు. దోమతెరలు వాడాలని తెలిపారు ఈ కార్యక్రమం లో సబ్ యూనిట్ అధికారి మురళి, రామ ప్రతాప్ ఎమ్ పి హెచ్ ఇ ఓ, రవీంద్రనాథ్,,,వెంకట సుబ్బమ్మ సూపర్ వైజర్స్ రేవతి ఏ ఎన్ ఎం, సుబ్బలక్ష్మి ఆశా వర్కర్ పాల్గొన్నారు.

# పటిష్టమైన భద్రత నడుమ బ్యాలట్ బాక్స్ ల స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాటు.

### 24/7 గంటల నిరంతరంగా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో బందోబస్తు విధులు మరియు నిఘా కెమెరాలతో పర్యవేక్షణ.

### జిల్లా ఎస్ పి సిద్ధార్థ కౌశల్



కడప మే 17 (తరణం క్రైమ్ రిపోర్ట్)సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం ఇ.వి.ఎం. బాక్స్ లను జిల్లా కేంద్రం లోని రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల మౌలానా అజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీ లో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ ల భద్రతా ఏర్పాట్లను శుక్రవారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు అధికారులతో కలిసి పరిశీలించి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... స్ట్రాంగ్ రూమ్ ల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు మరియు సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తూ కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా పటిష్ట భద్రతను కల్పించాలని ప్రతి ఒక్క సిబ్బంది మరియు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు 144 సెక్షన్ అమలో ఉంటుందన్నారు. జిల్లాలో ఎవరైనా హింసాత్మకమైన ఘటనలకు పాల్పడిన, విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరించిన, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎక్కడ కూడా 4 గురు అంతకు మించి గుంపులు, గుంపులుగా ఉండకూడదని, అనుమతులు లేకుండా ఎక్కడ సభలు, ప్రచారాలు నిర్వహించకూడదన్నారు. ఎవరైనా అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, కడప డి.ఎస్పీ ఎం.డి షరీఫ్, ఎ.ఆర్ డి.ఎస్పీ మురళీధర్, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్. సుధాకర్, 'దిశ' డి.ఎస్పీ రమాకాంత్, డి. టి.సి డి. ఎస్పీ రవికుమార్, రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ కె. రామచంద్ర, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.